Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 133 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 22-05-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

## మళ్లీ విజృంభిస్తున్న కోవిడ్.. మహారాష్ట్రలో 52 కేసులు నమోదు



మహమ్మారి కోవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. ప్రస్తుతం మహారాష్ట్రలో 52 కొవిడ్ పాజిటీవ్ కేసులను గుర్తించినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. జనవరి నుండి ఇప్పటివరకు 106 కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు తెలిపింది.వైరస్ కారణంగా ఇద్దరు మరణించినట్లు పేర్కొంది. వీటిలో 101 కేసులు ముంబైలో నమోదైనట్లు వెల్లడించింది.

మంగళవారం మరో 19 కోవిడ్ కేసులు బయటపడినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఇందులో 15 ముంబైలో, 3 కొల్హాపూర్‌లో, ఒకటి పూణేలో గుర్తించినట్లు చెప్పారు. పాజిటివ్‌గా నిర్ధారించబడిన ఓ వ్యక్తి కొంతకాలం క్రితం కోలుకున్నాడని పూణేలోని ఆరోగ్య అధికారులు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 మంది కోవిడ్ పాజిటివ్ రోగులు ఉన్నారని.. వారు ఇంట్లో కోలుకుంటున్నారని చెప్పారు. 16 మంది రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. కేసులు పెరుగుతుండటంతో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది.

## ఆంధ్రప్రదేశ్‌లో మెగా యోగా!
## నేటి నుంచి యోగాంధ్ర ప్రచారానికి శ్రీకారం



- నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రచార కార్యక్రమాలు
- 30 రోజుల్లో రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేస్తాం
- జూన్ 21న ప్రధాని మోదీ సమక్షంలో మెగా ఈవెంట్
- అయిదు లక్షల మంది పాల్గొనే అవకాశం
- యోగాతో మానసిక బలం, ఆరోగ్యం స్థిరంగా ఉంటాయి
- అందరి జీవితాల్లో యోగా ఒక భాగం కావాలి
- రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు

2లో

# ఉగ్రకుట్రలో జ్యోతి మల్హోత్రా!

- పహల్గామ్ దాడివెనుక హస్తం కర్త, కర్మ మొత్తం ఆమేనా?
- అందం ముసుగేసిన పాకిస్థాన్ స్పై
- యూట్యూబర్ పేరుతో దేశ ద్రోహం
- పాక్ స్పై ఏజెన్సీ ఐఎస్ఐతో సంబంధాలు
- పంజాబ్ ప్రావిన్స్ సీఎం మరియంతో భేటీలు
- గూఢచర్యం ఆరోపణలకు మరింత బలం
- ఎంక్వైరీలో బయటపడుతున్న వాస్తవాలు



జ్యోతి మల్హోత్రా విషయంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే.. మరొక ఫొటోలో పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె, ప్రస్తుతం పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రిగా ఉన్న మరియం నవాజ్ షరీఫ్‌తో కలిసి కనిపించింది. ఈ ఫొటో ఇప్పుడు తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. పాక్‌లోని ఒక రాజకీయ నాయకురాలితో, అదీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తితో జ్యోతి మల్హోత్రాకు ఉన్న పరిచయంపై పోలీసులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలన్నీ జ్యోతి మల్హోత్రాపై ఉన్న గూఢచర్యం ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడితో ఆమె పాకిస్థాన్ పర్యటనకు ఏమైనా సంబంధం ఉందా? అన్న కోణంలో కూడా దర్యాప్తు అధికారులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో

మిగతా 2లో

యూట్యూబర్ ముసుగులో జ్యోతి మల్హోత్రా గూఢచారిగా మారింది. భారత సైనిక స్థావరాలను చిత్రీకరించి, దేశ రహస్యాలను పక్కాగా ఐఎస్ఐ ఏజెంట్ డానిష్‌కు చేరవేసింది. 2024లో హర్యానా-పంజాబ్ సరిహద్దుల్లో సంచరిస్తూ సైనికుల కదలికలను చేరవేస్తుండగా అనుమానం వచ్చి అరెస్టయ్యింది. ఆమె ఫోన్ పరిశీలించగా టెర్రరిస్టులతో సంబంధాలున్నట్లు నిర్ధారణ అయింది. ఇక.. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమెకు సంబంధించిన కొన్ని కొత్త కోణాలను దర్యాప్తులో భాగంగా వెలుగులోకి వచ్చినట్టు పోలీసులు తెలిపారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి కేవలం రెండు నెలల ముందు, జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌లో పర్యటించినట్లు పోలీసులు వెల్లడించారు.జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి. ఒక వీడియోలో మల్హోత్రా లాహోర్‌లోని ఒక రెస్టారెంట్‌లో కొంతమంది వ్యక్తులతో కలిసి భోజనం చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే.. ఆమెతో పాటు ఉన్న ఆ వ్యక్తులు ఎవరు? అనే విషయంపై పోలీసులు ఇంకా స్పష్టతనివ్వలేదు.



## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్ కౌంటర్...
# 34 మంది నక్సల్స్ మృతి

- మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు
- ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టు సమాచారం
- 34 మంది మావోయిస్టులు, ఒక పోలీస్ సహాయకుడు మృతి
- ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్
- 55 గంటల పాటు కొనసాగిన ఎదురుకాల్పులు
- కేశవరావుపై 1.5 కోట్ల రివార్డు
- వివరాలు వెల్లడించని పోలీసు అధికారులు

**చత్తీస్‌గడ్ :** మావోయిస్టు పార్టీ సైనిక దళపతి, అగ్రనేత నంబాబ కేశవరావు.. అలియాస్ బసవరాజు ఇకలేరు. చత్తీస్‌గడ్‌లో మావోయిస్టులు, కేంద్ర భద్రతదళాల మధ్య బుధవారం తెల్లవారు జామున రాజుకున్న భీకర పోరులో 70 ఏళ్ల మావోయిస్టు కురువృద్ధుడు కేశవరావు నేలకూ లారు. ఈ సమాచారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. మావోయిస్టు కీలక అగ్రనేత పొలిట్ బ్యూరో సభ్యుడు నంబాల కేశవరావు మరణాన్ని అటు భద్రతదళాలు, ఇటు మావోయిస్టులు ధ్రువీకరించలేదు. చత్తీస్ గఢ్ దండకారణ్యంలో (అబుజ్ మడ్) బుధవారం భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య భీకర యుద్ధంలో 34 మంది మావోయిస్టులు, ఒక పోలీస్ సహాయకుడు మృతి చెందినట్టు తాజా సమాచారం కలకలం రేపింది. చత్తీస్ గడ్ దంతెవాడ, నారాయణపూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఇంకా ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. మావోయిస్టు పార్టీ ఆర్మీ చీఫ్.. దళపతి నంబాల కేశవరావు మరణించినట్టు తీవ్ర ప్రచారం జరుగుతోంది. నక్సల్బరి సిక్కోలు బిడ్డ నంబాల కేశవరావు 1955లో

మిగతా 2లో



## దౌత్య బృందాల విదేశీ పర్యటన ప్రారంభం

- ఆపరేషన్ సిందూర్" పై ప్రపంచ దేశాలకు వివరించనున్న భారత్ పాకిస్థాన్ ఉగ్రసంబంధాలను అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టడమే లక్ష్యం
- నేటి నుంచి భారత ప్రతినిధి బృందాల విదేశీ పర్యటనలు ప్రారంభం తొలి విడతలో ఇండోనేసియా, జపాన్, యూఏఈ వంటి దేశాలకు రెండు బృందాలు

2లో

## రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే : రేవంత్

- గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..

2





## జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ విచారణకు హాజరవుతా : ఈటల

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ నుంచి వచ్చే నోటీసులకు భయపడబోనని, కేసీఆర్ హయాంలో జరిగిన విషయాలను అవసరమైతే వెల్లడిస్తానని ఆయన తెలిపారు. తనకు ఇంకా కమిషన్ నుంచి అధికారికంగా ఎలాంటి నోటీసులు అందలేదని, ఒకవేళ వస్తే పార్టీ అనుమతి తీసుకుని తప్పకుండా స్పందిస్తానని ఈటల తెలిపారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, వాటి పర్యవసానాల గురించి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరినవారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో నేడు ఆయన

మిగతా 2లో

## రేవంత్ ది కమిషన్, కమీషన్స్ ప్రభుత్వం కేటీఆర్



**హైదరాబాద్:** సమస్యలను గాలికి వదిలి నోటీస్‌లు ఇస్తున్నారని రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని అన్నారు. ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు. చట్టాల మీద విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులిచ్చినా హామీల అమలుపై ప్రభుత్వాన్ని వదలమని అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని

మిగతా 2లో

# ఉగ్రకుట్రలో జ్యోతి మల్హోత్రా!

మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**తెలియుదు.. గుర్తులేదు..**

నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ యూట్యూబర్ జ్యోతిని విచారించి, కీలక ఆధారాలు సేకరించింది. వాట్సాప్ చాట్, టెలిగ్రామ్ సందేశాలు, ఫోన్ రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. గతేడాది ఢిల్లీలో పాక్ హైకమిషన్ ఇఫ్తార్ విందు వీడియోపైనా ఆరా తీస్తోంది. అయితే.. పూర్తి సమాచారం తెలుసుకునేలా జ్యోతి సహకరించడం లేదని, నిజాలు దాచిపెడుతున్నట్లు ఎన్ఐఏఅనుమానిస్తోంది. జ్యోతి కేసు.. దేశ భద్రతకు సంబంధించి కీలకమైనది కావడంతో కేంద్రం ఉన్నత స్థాయి దర్యాప్తు సంస్థకు అప్పగించే యోచనలో ఉంది.

**ఆ ఏజెన్సీకి.. అన్నింటినీ డీకోడ్ చేసే సామర్థ్యం**

ఫెడరల్ యాంటీ-టెర్రర్ ఇన్వెస్టిగేషన్ సంస్థ.. ఇది ఎన్ఐఏలో ఓభాగం.. గూఢచర్యం వంటి తీవ్రమైన కేసులను ఈజీగా సాల్వ్ చేసిన రికార్డ్ ఈ సంస్థకు ఉంది.

అలాగే.. దీని దర్యాప్తు అంతర్జాతీయ స్థాయిలో ఉంటుంది. విచారణ తీరు కూడా చాలా కఠినంగా ఉంటుంది. సాక్ష్యాలు సేకరించడంలో నిపుణులు. డిజిటల్ ఆధారాలు, ఫోన్ రికార్డులు, సోషల్ మీడియా ఖాతాలను లోతుగా పరిశీలిస్తారు.

నిందితులను మానసికంగా ఒత్తిడికి గురిచేసి నిజాలు రాబడతారు. ముఖ్యంగా డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ ట్రాకింగ్, ఎన్‌క్రిప్టెడ్ సందేశాల విశ్లేషణలో నిపుణులు.. వాట్సాప్, టెలిగ్రామ్ లాంటి ప్లాట్‌ఫారమ్‌లలో జ్యోతి పంపిన సమాచారాన్ని డీకోడ్ చేసే సామర్థ్యం ఈసంస్థకు ఉంది.

జ్యోతి వీడియోల్లోని ప్యాటర్న్‌లను, జియో-లొకేషన్ డేటాను లోతుగా పరిశీలిస్తారు. ఐఎస్ఐ అధికారులతో జ్యోతి చాట్‌లను, ఫోన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నారు..

**గూఢచర్యం కేసులో 14 మందిని అరెస్టు చేసిన ఎన్ఐఏ**

ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్విస్టిగేషన్ రంగంలోకి దిగితే జ్యోతి నిజాలు చెప్పే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈసంస్థ దర్యాప్తు వేగంగా, కచ్చితంగా ఉంటుంది. అలాగే జ్యోతి నోట్స్‌లో ఐఎస్ఐ అధికారులతో సమావేశాల వివరాలు, సైనిక స్థావరాల స్కెచ్‌లు ఉన్నట్లు తెలిసింది. ఒకవేళ ఫెడరల్ యాంటి టెర్రరిస్ట్ టీమ్ రంగంలోకి దిగితే, పాకిస్థాన్‌లోని నెట్‌వర్క్, ఆమె ఆర్థిక లావాదేవీల వివరాలు తెలిసే అవకాశం ఉంది. జ్యోతి కేసు భారత భద్రతా వ్యవస్థకు పెను సవాలుగా మారింది. జ్యోతి నిజాలు చెప్పకపోతే నెట్‌వర్క్, మనదేశంలో వారి ఏజెంట్ల సమాచారం బయటకు రాకపోవచ్చు. గత రెండు వారాల్లో దేశంలో మొత్తం 14 మందిని గూఢచర్యం ఆరోపణలపై అరెస్టు చేశారు, ఇంకా ఎంతమంది ఉన్నారన్నది తెలియాల్సి ఉంది. అందుకే ఫెడరల్ యాంటి టెర్రర్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను రంగంలోకి దింపాలని కేంద్రం భావిస్తోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్ కౌంటర్... 34 మంది నక్సల్స్ మృతి

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియన్నపేట గ్రామంలో జన్మించారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో బీ టెక్ చదివారు. ఆయన కబడ్డీ క్రీడాకారుడు. ఆయన వామపక్ష విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. సీపీఐ -ఎంఎల్ (పీపుల్స్ వార్) 1980లో శ్రీకాకుళంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ కు నాయకత్వం వహించారు. అప్పుడు ఆర్ఎస్ ఎస్, ఆర్ఎస్ యూ మధ్య ఘర్షణలో మాత్రమే కేశవరావు అరెస్టు అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆయన పోలీసులకు చిక్కలేదు. ఆయన పుట్టిన ఊరు జియన్నపేటలో ఆయన పేరిట ఆస్తి లేదు. వరంగల్ ఆర్ఈసీలో ఇంజనీరింగ్ విద్యలో చేరాడు. అప్పుడే ఆయన మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితు డయ్యాడు.

1984లో ఆయన ఎం టెక్ చదువుతూ నక్సలైట్ల ఉద్యమంలో చేరాడు. అప్పటి నుంచి ఆయన నక్సలైట్ల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మార్క్సిజం -లెనినిజం- మావోయిజం భావజాలానికి బలంగా కట్టుబడి ఉన్నాడు. అతను 1970ల నుంచి నక్సలైట్ ఉద్యమంలో పాల్గొన్నాడు . 1980లో ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ ఏర్పడినప్పుడు, అతను కీలక నిర్వాహకులలో ఒకడు.తూర్పు గోదావరి విశాఖపట్నం జిల్లాల్లోకి ప్రవేశించిన తొలి కమాండర్ ఆయన.

రావు , మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్జీ) మల్లుజోల వేణుగోపాల్, మల్లా రాజి రెడ్డిలతో కలిసి 1987లో బస్తర్ అడవులలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్టీటీఈ) మాజీ యోధుల బృందం నుండి ఆకస్మిక దాడుల వ్యూహాలు, జెలటిన్ నిర్వహణలో శిక్షణ పొందారు. 1992లో, ఆయన పూర్వపు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్- లెనినిస్ట్) పీపుల్స్ వార్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

2004లో, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ) విలీనం ద్వారా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఏర్పడినప్పుడు , సైనిక వ్యూహాలు పేలుడు పదార్థాల వాడకంలో, ముఖ్యంగా ఐఈడీల వాడకంలో తన నైపుణ్యం కారణంగా కేశవరావు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా , పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. నంబాల కేశవ రావుకు అనేక పేర్లు ఉన్నాయి. బసవరాజు, గగన్న అని పిలుస్తారు ఒక భారతీయ మావోయిస్టు రాజకీయవేత్త , కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి ప్రస్తుతం భారత జాతీయ దర్యాప్తు సంస్థ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నారు. సీపీఐ (మావోయిస్టు) సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్. 2018 నవంబర్ లో ముప్పాల లక్ష్మణరావు (అలియాస్ గణపతి ) రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యాడు. ఛత్తీస్‌గఢ్ , మహారాష్ట్ర, ఒడిశాలో జరిగిన దాదాపు అన్ని ప్రధాన మావోయిస్టు దాడుల వెనుక కూడా అతను ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

2010లో ఛత్తీస్ గఢ్ జరిగిన ల్యాండ్ మైన్ పేలుళ్లలో 76 మంది సీఆర్పీఎఫ్ జవానులను మట్టు పెట్టిన ఘటనలో కేశవరావు కీలకపాత్ర పోషించినట్లుగా స్పష్టమైంది. అయనపై కోటిన్నర రూపాయిల రివార్డు కూడా ఉంది.2010 నుంచి కేశవరావును పట్టుకునేందుకు అటు కేంద్ర బలగాలు, ప్రత్యేక పోలీస్ బలగాలు కూడా ప్రయత్నిస్తూనే వచ్చాయి. పోలీసులు జరిపిన పలు ఎన్ కౌంటర్ల నుంచి నంబాల తప్పించుకున్నారు.

చివరకు బుధవారం జరిగిన పోలీసుల ఎదురుకాల్పులలో నంబాల కేశవరావు తో పాటు 31 మంది మావోయిస్టులు మృతి చెందారని ప్రచారం జరుగుతోంది ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపిన ప్రకారం, కేశవరవు గెరిల్లా యుద్ధం, కొత్త రకాల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్‌ల వినియోగంలో బలమైన సైనిక వ్యూహాలను కలిగి ఉన్నాడు . అతను క్షేత్ర వ్యూహంలో దూకుడుగా ఉండటమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో తెలుగుదేశం పార్టీ నాయకుడు కిడారి శరవేశ్వర్ రావు హత్యకు కేశవరావే కారణమని పోలీసు వర్గాల సమాచారం. 2010లో దంతేవాడలో జరిగిన మావోయిస్టు దాడిలో 76 మంది సీఆర్‌పిఎఫ్ సైనికులు మరణించారు.

జీరామ్ ఘాటి దాడిలో మాజీ రాష్ట్ర మంత్రి మహేంద్ర కర్మ ఛత్తీ స్ గఢ్ కాంగ్రెస్ నాయకుడు నంద్ కుమార్ పటేల్ సహా 27 మంది మరణించారు.. ఈ దాడులన్నింటిలోనూ కేశవరావు వ్యూహం ఉన్నట్టు పోలీసులు చెబుతుంటారు. ఇక అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పై అలిపిరి బాంబ్ బ్లాస్ట్‌కు, బలిమెలలో సిఆర్పీఎఫ్ సిబ్బంది ఊచకోతకు కేశవరావే ప్రధాన సూత్రధారి ఇందులో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గగన్నా కూడా ఉన్నారు.

అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై అలిపిరిలో బాంబ్ బ్లాస్ట్, బలిమెలలో భద్రత బలగాలపై దాడిలో నంబాల కీలక సూత్రధారి. భారతదేశ మావోయిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకుడు. ప్రస్తుతం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. 2018 లో ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి నుంచి ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు.

**వ్యక్తిగత నేపథ్యం.. పుట్టిన సంవత్సరం: 1955**

జన్మస్థలం: జియన్నపేట గ్రామం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్
విద్యా ప్రస్థానం: వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మునుపటిరీజినల్ఇంజినీరింగ్‌కాలేజ్) నుంచి బీటెక్ పూర్తి చేశాడు.

**ఉద్యమంలో పాత్ర..**

నంబాల కేశవరావు 1970ల నుంచి నక్సలైట్ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నారు. 1980లో ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.

2004లో పీపుల్స్ వార్ మరియు మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా విలీనంతో ఏర్పడిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)లో కేంద్ర సైనిక కమిషన్ నాయకత్వ బాధ్యతలు చేపట్టారు.

**సైనిక నైపుణ్యం...**

గెరిల్లా యుద్ధ నైపుణ్యాలు, పేలుడు పదార్థాల వినియోగం, ముఖ్యంగా ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైసెస్ వినియోగంలో నిపుణుడు. 1987లో బస్తర్ అడవుల్లో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలాం మాజీ యోధుల దగ్గర శిక్షణ పొందారు.

**ప్రముఖ దుర్ఘటనలు..**

నంబాల కేశవరావు అనేక ప్రధాన మావోయిస్టు దాడుల వెనుక ఉన్నారని అనుమానిస్తున్నారు. 2010లో దంతేవాడలో 76 సీఆర్‌పీఎఫ్ జవాన్లు హతమైన దాడి, 2013లో జీరాం ఘాటిలో 27 మంది, అందులో మాజీ మంత్రి మహేంద్ర కర్మ, కాంగ్రెస్ నాయకుడు నంద కుమార్ పటేల్ హత్యలు ఆయన ప్రణాళికలో భాగంగానే జరిగాయని భావిస్తున్నారు. అలాగే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తిరుపతిలో జరిగిన బాంబు దాడి , ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో తెలుగుదేశం పార్టీ నాయకుడు కిడారి శరవేశ్వర్ రావు హత్య, బలిమెలలో దాడిలో కూడా కేశవరావు హస్తం ఉందని అధికార వర్గాలు అంటున్నాయి.

**ప్రస్తుత స్థితి...**

ప్రస్తుతం భారత జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ హిట్ లిస్టులో నంబాల కేశవరావు ఉన్నారు. ప్రస్తుతం పరారీ జాబితాలో ఉన్నాడు. ఇతడి సమాచారం కోసం రూ.1.5 కోట్ల బహుమతి ప్రకటించ బడింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర అడవుల్లో మావోయిస్టు కార్యకలాపాలను నడిపిస్తున్నారని సమాచారం.

# రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే : రేవంత్

**హైదరాబాద్ :** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు.

రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్ అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. “సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు” అన్నారు.

అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ. రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు..

కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# ఈ పండ్లను మీరు ఎప్పుడైనా తిన్నారా..? వీటి లాబాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!

స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, క్రాన్ బెర్రీ.. ఇలా అనేక రకాల బెర్రీ పండ్ల గురించి మీరు వినే ఉంటారు. ఆయా పండ్లను చూసి కూడా ఉంటారు. కానీ మల్బెర్రీ పండ్లను మీరు ఎప్పుడైనా చూశారా..? ఈ పేరును చాలా మంది వినే ఉంటారు. కానీ ఈ పండ్లను చూసి ఉండరు. మనకు రహదారుల పక్కన లేదా స్టోర్స్‌లో మల్బెర్రీ పండ్లను బాక్సుల్లో పెట్టి విక్రయిస్తుంటారు. ఇవి ఎంతో తియ్యగా ఉంటాయి. చూసేందుకు ఆకర్షణీయంగా కూడా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మల్బెర్రీ పండ్లు సాధారణంగా తెలుపు, ఎరుపు, బ్లాక్ రంగుల్లో ఉంటాయి. అయితే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మల్‌బెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.



**రోగాలు రాకుండా రక్షణ..**

రెస్వెరెట్రాల్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ బెర్రీ పండ్లలో అధికంగానే ఉంటాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మల్బెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇదే పోషక పదార్థం రెడ్ వైన్‌లోనూ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. గుండె కండరాలు వాపులకు గురి కాకుండా చూస్తుంది. రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

**కంటి చూపు సమస్యకు..**

మల్బెర్రీ పండ్లను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మల్బెర్రీ పండ్లలో 1-డిఆక్సీనోజిరిమైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కార్బొహైడ్రేట్లను శరీరం త్వరగా గ్లూకోజ్‌గా మార్చకుండా చూస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ పెరగవు, నియంత్రణలో ఉంటాయి. అందువల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బెర్రీ పండ్లలో జియాజంతిన్, లుటీన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. కళ్లు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది.

**క్యాన్సర్ రాకుండా..**

మల్బెర్రీ పండ్లలో బయో యాక్టివ్ సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే ఆంథో సయనిన్స్, రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనాల్ల క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్బెర్రీ పండ్లలో విటమిన్ కె, క్యాల్షియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లన తినడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఇలా మల్బెర్రీ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఆంధ్రప్రదేశ్‌లో మెగా యోగా! నేటి నుంచి యోగాంధ్ర ప్రచారానికి శ్రీకారం

**వెలగపూడి :** 11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో నేడు మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు.

యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాని మోదీ కారణమన్నారు. మెరుగైన జీవనానికి యోగా దోహద పడుతుందన్నారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అన్నారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి..**

అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అన్నారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర-2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు.

**కుప్పంలో చంద్రబాబు.. గంగమ్మకు పట్టు వస్త్రాలు..**

ముఖ్యమంత్రి సొంత నియోజవర్గం కుప్పంలో జరుగుతున్న ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో సీఎం చంద్రబాబు సతీసమేతంగా పాల్గొన్నారు.. మంగళగిరి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బుధవారం మధ్యాహ్నం కుప్పం చేరుకున్నారు. నేరుగా గంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.. అనంతరం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయించారు.

## దౌత్య బృందాల విదేశీ పర్యటన ప్రారంభం

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ఉగ్రవాద సంబంధాలను ప్రపంచ దేశాల ముందు ఉంచేందుకు భారత్ తన దౌత్య కార్యకలాపాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఏడు భారత ప్రతినిధి బృందాల్లో రెండు బృందాలు తమతమ నిర్దేశిత దేశాలకు ఈరోజు బయలుదేరాయి. జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని బృందం తొలుత ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ దేశాల్లో పర్యటించనుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజిత సారంగి, బ్రిజ్ లాల్, హేమాంగ్ జోషి, ప్రదాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్, కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్, మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు.శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే నేతృత్వంలోని మరో బృందం యూఏఈ, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లైబీరియా దేశాలకు బయలు దేరింది.“పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. గత 40 ఏళ్లుగా దీని ప్రభావం మాపై పడుతోంది. ఉగ్రవాదం విషయంలో పాక్ వైఖరిని ప్రస్తుతం ప్రపంచవేదికలపై ఎండగట్టబోతున్నాం” అని సంజయ్ ఝా ప్రయాణానికి ముందు తెలిపారు. 140 కోట్ల భారతీయుల భద్రత విషయంలో తామంతా రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలుస్తామని చెప్పారు.పహల్గామ్‌లో 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ “ఆపరేషన్ సిందూర్” కింద పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై వైమానిక దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ వాదనలను తిప్పికొట్టి, వాస్తవాలను ప్రపంచానికి వివరించేందుకు ఈ దౌత్య యాత్ర చేపట్టారు. మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా , వాటిలో రెండు బృందాలు తమకు కేటాయించిన దేశాలకు బయలుదేరాయి.

## జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ విచారణకు హాజరవుతా : ఈటల

మీడియాతో మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనతో పాటు మంత్రులుగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కడియం శ్రీహరి వంటి నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, వారికి అప్పటి పరిస్థితులు తెలియవా అని ఈటల ప్రశ్నించారు. తాను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆ శాఖ కార్యదర్శిగా పనిచేసిన రామకృష్ణారావే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

కేసీఆర్‌తో విభేదించడానికి అందరూ జంకుతున్న రోజుల్లోనే తాను ఆరు నెలల పాటు ఎలా పోరాటం చేశానో తెలంగాణ సమాజం మొత్తం చూసిందని, కాబట్టి ఇలాంటి నోటీసులకు తాను భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు.కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ఒక మంత్రివర్గ ఉపసంఘంలో తాను, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి సభ్యులుగా ఉన్నామని, ఆ కమిటీ కొనసాగుతుండగానే తెరవెనుక ఏం జరిగిందో త్వరలోనే మీడియాకు వెల్లడిస్తానని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజినీర్లే, ముఖ్యమంత్రి చెప్పినట్లుగానే ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నప్పుడు, ఇక మంత్రుల నిర్ణయాలపై ఏం విచారణ చేస్తారని ఈటల నిలదీశారు. తనకు నోటీసులు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభాసుపాలవుతారని ఆయన వ్యాఖ్యానించారు. విచారణ కమిషన్ గడువును పదేపదే ఎందుకు పొడిగిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కమిషన్‌ను నిజంగా ప్రజల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారా, లేక రాజకీయ బ్లాక్‌మెయిల్ కోసం వాడుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.

## రేవంత్ ది కమిషన్, కమీషన్స్ ప్రభుత్వం కేటీఆర్

కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండలో నేడ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ ఎల్ బిసి టన్నెల్ కూలి, 8 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు%ొ% అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది రేవంత్ సర్కార్ కు లేకపోయిందన్నారు%ొ% మీ కమిషన్‌ల అరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారని మండిపడ్డారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇదన్నారు%ొ% ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకంపై దృష్టి ఉంచి, కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారన్నారు కెటిఆర్.. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు అని అన్నారు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కమిషన్ లు, కమీషన్ల ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

## సెక్రటేరియేట్ మీడియా పాయింట్ వద్ద ట్రాఫిక్ సీఐ ఓవరాక్షన్.. జర్నలిస్టులపై దురుసు ప్రవర్తన

**ఖైరతాబాద్, మే 21 :** ఇక్కడ బండ్లు ఎవడు పెట్టుకోమన్నాడు.. ఇది మీడియా పాయింట్ అయితే ఏందీ.. తీసేయ్ అంటూ జర్నలిస్టులపై ఓ ట్రాఫిక్ సీఐ బెదిరింపులకు దిగాడు. ప్రభుత్వం అధికారికంగా మీడియా కోసం కేటాయించిన స్థలంలోనే వాహనాలు పెట్టుకున్నామంటే కూడా వినకుండా దురుసుగా ప్రవర్తించాడు. సెక్రటేరియేట్ వద్ద విధుల కోసం వచ్చిన జర్నలిస్టులపై నోరుపారేసుకున్నాడు. సచివాలయం మీడియా పాయింట్ సాక్షిగా ఈ ఘటన చోటు చేసుకుంది.బుధవారం తమ విధుల్లో భాగంగా పలువురు జర్నలిస్టులు సెక్రటేరియేట్ మీడియా పాయింట్ వద్దకు వచ్చారు. అక్కడే ఎదురుగా వాహనాలు పార్కింగ్ చేశారు. అంతలోనే అక్కడికి చేరుకున్న ట్రాఫిక్ సీఐ భాస్కర్ ఈ బండ్లు ఎవడు పెట్టుకోమన్నాడు%ొ%తీసేయమంటూ గద్దించాడు. ఇది తమ కోసం ప్రభుత్వం కేటాయించిన మీడియా పాయింట్ అని, కేటాయించిన స్థలంలోనే వాహనాలు పెట్టుకున్నామని, తమకు ఇదొక్కటే పార్కింగ్ ఉందని పలువురు జర్నలిస్టులు చెబుతున్నా వినకుండా మీడియా పాయింట్ ఐతే ఏందీ.. తీసి పారేయండంటూ వాగ్వాదానికి దిగాడు. అంతటితో ఆగకుండా పలువురు జర్నలిస్టులపై చేయి వేసి నెట్టివేశాడు.గత కొంత కాలంగా సదరు ట్రాఫిక్ సీఐ జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా మీడియా పాయింట్ వద్ద పార్కింగ్ చేసిన వాహనాలను ఫొటోలు తీస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని పలువురు జర్నలిస్టులు తెలిపారు. నిత్యం ముఖ్యమంత్రి సహా, మంత్రులు, ఉన్నతాధికారుల ప్రెస్‌మీట్‌లు, మీడియా కాన్ఫరెన్స్‌ల కవరేజీ కోసం వచ్చే తమపై సీఐ ప్రవర్తన మీడియా హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 22 మే 2025

## దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ ఇంచార్జీ భీమ్ భరత్.






సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. బుధవారంరాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పేదల పెన్నిధి దివంగత మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు మొయినాబాద్ మండల హిమాయత్ నగర్ చౌరస్తా లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరు పుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు నేతలు పూల మాలలు వేసి నివాళి ఆర్పించారు…ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ దేశానికి దిక్సూచి, ఐటీ రంగ అభివృద్ధి ప్రధాత, దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఉగ్రమూక దాడికి బలైన రాజీవ్ జీ.

నీ ఆశయం, స్ఫూర్తి మాకు, భవిష్యత్ తరాలకు ఎప్పుడూ స్ఫూర్తి దాయకమే అని చెప్పారు…..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య గారు , నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య గారు, షా బాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ,చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మరియు ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు….

## ఆధునిక భారత నిర్మాత యువ రాజకీయానికి మార్గదర్శి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన - ఆవుల రాజిరెడ్డి.







సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో, భారతదేశం యొక్క ఐటి విప్లవానికి మరియు ఆధునికీకరణకు పునాది వేసిన మహానాయకుడు, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పిసిసి ప్రధాన కార్యదర్శి మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“రాజీవ్ గాంధీ గారు నూతన భారత నిర్మాణానికి సాంకేతికత, విద్య, యువశక్తికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన స్మృతులను జ్ఞాపకంగా ఉంచుకుంటూ, ఆయన ఆశయ సాధన దిశగా నడవడం మన బాధ్యత” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికలకు సైకిళ్ళును పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు






సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సికింద్లపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి ఆధ్వర్యంలో ఆరు సైకిలను పంపిణీ చేయడం జరిగిందని లయన్ క్లబ్ సభ్యులు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి బాల బాలికలు ప్రయాణ సౌకర్యార్థం సైకిలను పంపిణీ చేయడం జరిగినది సామాజిక కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండి సేవలు చేసేది కేవలం లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ జోనని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మధు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే ఉపేక్షించది లేదు

**కల్తీ విత్తనాలు అమ్మకాలు జరిపే దుకాణ యజమానిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుని శిక్షించబడతారు**

**గ్రామీణ ప్రాంత ప్రజలు న్యాయ సహాయం అవసరం ఉన్నచో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు**

**ఏం.హేమలత**

**జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్**






సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ సూచన మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిప్పల్ తుర్తి గ్రామంలో రైతులతో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం.హేమలత, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్న ముక్కలాంటి వాళ్ళని నిరంతరం కష్టపడి పంటలు పండించి ప్రజలందరికీ తినడానికి ఆహారాన్ని అందించిన రైతులు వ్యవసాయ రంగంలో పంటలు పండించేటప్పుడు కావలసిన వరి ధాన్యం కానీ ఎరువులు గాని కొనుగోలు చేసినప్పుడు ఫర్టిలైజర్స్ యజమానులు రైతులకు కల్తీ ధాన్యాలను అమ్మకాలు జరిపితే చట్టరీత్యా నేరం, అమ్మకానికి పాల్పడ్డ దుకానుదారులపై చట్టరీత్య కఠినంగా చర్యలు తీసుకోబడి, కన్స్యూమర్ ఫోరం ద్వారా కొనుగోలు చేసిన రైతు నష్టపరిహారం పొందవచ్చు అన్నారు,

ౖతులు కానీ ప్రజలు కానీ న్యాయ సహాయం అవసరం ఉన్నచో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు అన్నారు,రైతులు సేంద్రియ ఎరువులు వాడి నిత్యవసర కూరగాయలను, వరి ధాన్యాన్ని మంచి దిగుబడితో పంటలను పండించి పంటలను, నిల్వచేసి ఉపయోగించుకోవడం వల్ల అనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చు అన్నారు,ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహార పదార్థాలతో పాటు, మంచి ఆక్సిజన్ ని అందించే వృక్షాలను కూడా పంట పొలాల్లో పెంచాలి అన్నారు, తద్వారా ప్రజలు స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండడానికి ఆస్కారం ఉందన్నారు,రైతులు పంట పొలాల సమస్యలతో కానీ, ఆర్థికపరమైన సమస్యలతో కానీ చట్టపరమైన సమస్యలతో కానీ అధైర్య పడి ఆత్మహత్యలకు పాలు పడొద్దని, భూములకు సంబంధించిన ఏదైనా చట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు దారిద్ర రేఖకు దిగువ ఉన్న వ్యక్తులు న్యాయ సహాయం గాని ఉచితంగా న్యాయవాదిని నియమించి మీ కేసులు కొనసాగించుటకు కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ని ఆశ్రయించవచ్చు అన్నారు,ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏఎస్ఐ సుందర్ రాజు, నర్సాపూర్ అగ్రికల్చర్ ఏఈఓ పి. తేజస్విని, అగ్రికల్చర్ సైంటిస్టులు డా. చైతన్య, గాయత్రి, జి.శ్రీ పూజ,చిప్పల్ తుర్తి పంచాయతీ కార్యదర్శి కె.శృతిజా, లీగల్ సర్వీస్ సిబ్బంది, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది

## కేసుల దర్యాప్తును సమర్థవంతంగా పూర్తి చేయాలి.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక కార్యచరణను రూపొందించారు. ఈ సందర్భంగా వాటిని అవలంబించే దిశగా సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న మూడు సర్కిల్ ఆఫీసులు, 8 పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలోని సుమారు 200 కేసులను పరిష్కరించే దిశగా పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు.పెండింగ్ లో ఉన్న కేసులలో ఎంవీఐ, పీఎంవీ రిపోర్టులు, అగ్రికల్చర్, వెటర్నరీ కార్యాలయాల రిపోర్టులను సాధ్యమైనంత త్వరగా తీసుకొని దర్యాప్తు పూర్తిచేసి పెండింగ్ కేసులు పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితుల కేసులను దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు సరైన న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్లో ఉన్న ఒక్కో కేసు వివరాలను క్షుణ్ణంగా అధికారులను అడిగి తెలుసుకుని, సులువుగా పూర్తి చెసే కేసులను మరియు మొత్తంగా రోజుకు దాదాపు 200 కేసులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రతీ పోలీస్ స్టేషన్ అధికారికి ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దర్యాప్తును పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్, సీఐలు జీ మొగిలి, రహీం పాషా, సబ్ డివిజన్లోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, రైటర్లు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందం



సత్యమేవ జయతే - పెద్దపల్లిపెద్దపల్లి : క్లిష్టమైన శస్త్ర చికిత్సలను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అభినందించారు. గత నాలుగు సంవత్సరాలుగా గర్భ సంచిలో గడ్డ తో ఇబ్బంది పడుతున్న మైనారిటీ మహిళ రక్తహీనత, ఫిట్స్‌తో బాధపడుతోంది.కాగా పలు సమస్యలతో బాధితురాలు ఇబ్బందులు పడుతున్నా వైద్యులు అనసూయ, శ్రీధర్ శౌరయ్య నేతృత్వంలో శస్త్ర చికిత్స చేసినట్లు శ్రీధర్ పేర్కొన్నారు. ఇలాంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి మాతా శిశు హాస్పిటల్ లో నిర్వహిస్తున్నామని, అవసరం ఉన్న ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కొండా శ్రీధర్ కోరారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోటపల్లి సంతోష రాజు



సత్యమేవజయతే. వికారాబాద్ జిల్లా. పరిగి లో పార్టీ సంగత సన్నహాక సమావేశం లో పాల్గొని, రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి సేవ చేసాడని ఆమె గుర్తు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను దోషిగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ కుట్ర..

**ప్రభుత్వం డైవర్షన్ పాలిట్రిక్సుకు తెరలేపింది**

**అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చింది..**

**న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉంది**

**- నాఫ్ స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు,**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**




సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను డైవర్షన్ చేసేందుకే కేసీఆర్ ను బదనాం చేసే దిశగా కుట్రలు చేస్తున్నారని నాఫాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. రాష్ట్రంలో కమిషన్ల పాలన నడుస్తున్నదని, కాంగ్రెస్ సొంత పార్టీ నాయకులు, మంత్రులే స్వయంగా చెప్తున్నారని పేర్కొన్నారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
పాలన సాధ్యం కానీ దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వం అన్ని వర్గాల నుండి వస్తున్న వ్యతిరేకత నుండి తప్పించుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపిందని చెప్పారు. ఇందులో బాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు గత ఇరిగేషనాశాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావు, ఆర్థికశాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కు నోటీసులు ఇచ్చిందని మండిపడ్డారు.
గోష్ కమిషన్ రెండు రోజుల క్రితమే కేసీఆర్, హరీష్ రావు ఇతరులను ఎవరినీ విచారణ జరపాల్సిన పరిస్థితి లేదని, రిపోర్టు ఇస్తారని చెప్పిన ఒక్క రోజులోనే ఓ దినపత్రిక విచారణ చేయకుండానే కేసీఆర్, హరీష్ రావును దోషులుగా ఎలా చూపెట్టగలరని రాసిన వెంటనే ప్రభుత్వం జీవో తీసి నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా ఆధారంగా దోషులుగా చిత్రీకరించాలనే ఉద్దేశంతోనే నోటీసులు జారీ అయినట్లు బావిస్తున్నామన్నారు. 17 నెలల పాలనలో ఏ ఒక్క హామీని అమలుచేయకుండా కమిషన్ల పంపిణీపై ప్రభుత్వ పాలన నడుస్తుందని ఆరోపించారు.
కాంట్రాక్టర్లు కమిషన్లు ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల స్వయానా ఓ మంత్రి అందరు మంత్రులు డబ్బులు తీసుకుంటున్నారని చెప్పిన విషయం ద్వారానే ప్రభుత్వ పనితీరు అర్థమవుతుందన్నారు. సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా కేసీఆర్ పని చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణను సస్యశ్యామలం చేశారని కొనియాడారు. కేసీఆర్ ను కేవలం దోషిగా చూపాలన్న దురుద్దేశంతోనే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఎండిన చెరువులు, పంటలే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయంపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. కోర్టు తీర్పును తాము గౌరవిస్తామన్నారు.

రాజకీయ కక్షలో భాగంగానే నోటీసులు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ రాజకీయ కక్షలో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. అడగోలు హామీలతో నేర చరిత్ర కలిగిన రేవంత్రెడ్డి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. గత ఏడాది 2024-25 విద్యాసంవత్సరంలో విద్యార్థులకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, వృద్ధులు, వితంతువులు ఫించన్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. హామీల అమలు నుండి ప్రజల దృష్టిని మరల్చే విధంగా కమిషన్ పేరు మీద కేసీఆర్ కు నోటీసులు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.
కేసీఆర్ తెలంగాణను సాధించినందునే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని గుర్తుంచుకోవాలన్నారు. లేకోపోతే ఆంధ్రోళ్ల సంచులు మోసుకుంటూ ఉండేవాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు పంప్ హౌస్‌లు, అప్పర్మానేరు, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్ ప్రాజెక్టులు అన్నీ కేసీఆర్ నిర్మించారని తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కుంగినంత మాత్రాన మొత్తం నిర్మాణమే లోపభూయిష్టంగా ఉందంటూ అడ్డమైన కమిషన్ వేసి కేసీఆర్ను బదనాం చేసే నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు వచ్చినా ప్రజలకు కష్టాలు వస్తాయని నానుడి ఉందన్నారు.
ప్రభుత్వం వేసిన కమిషన్ నుండి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తంగళ్లపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో ఈజీఎస్ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. చిన్న నీటిపారుదల, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ కాల్వల మరమ్మతు పనులు గుర్తించి పనులు చేయించాలని సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు జూన్ 2 నాటికి స్వయం ఉపాధి



యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, డీఆర్‌డీవో ఎం కాళిందిని, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కలెక్టర్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా అనాథ వివాహం

**అనాథ వధువుకు అన్నీ తానై నడిపించిన కలెక్టర్ శ్రీ హర్ష**

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన కలెక్టర్ శ్రీ హర్ష, ఎమ్మెల్యే విజయ రమణారావు**

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : అనాథ వధువు వివాహానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అన్ని తానయ్యారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో తలపెట్టిన మానస- రాజేష్ ల కళ్యాణ మహెూత్సవం బుధవారం బుధవారం ఉదయం 11 గంటల 5 నిమిషాలకు వైభవోపేతంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రికను వివాహం చేసుకున్న వరుడు రాజేష్‌తో పాటు అతడి తల్లిదండ్రులు రేణుక, యాకయ్యను అభినందించారు. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డీ వేణు, జిల్లా ఉన్నతాధికారులు,




అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరుల కోసం జిల్లాలోని ఉద్యోగుల నుంచి సేకరించిన రూ.61 వేల 800 చెక్కును కలెక్టర్ అందించారు.

# కాంగ్రెస్ కక్ష సాధింపులకు పరాకాష్ట.. కేసీఆర్‌కు నోటీసులపై స్పందించిన పాడి

**కేసీఆర్ కు నోటీసులు, దుర్మార్గమైన చర్య**

**- తెలంగాణ ఆత్మగౌరవానికి గొడ్డలిపెట్టు**

**- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

సత్యమేవ జయతే - హుజురాబాద్

హుజురాబాద్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రతికా ప్రకటన విడుదల చే శారు. ఈ సందర్భంగా ఆయన వారికి నోటీసులు అందజేయడంపై తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఎదుగుతున్న నాయకులను, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకులను ఇలా వేధించడం దారుణమని పేర్కొన్నారు. విశ్వఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ వచ్చిన ఖ్యాతిని, ప్రజల్లో ఏర్పడిన గౌరవాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా కక్ష తీర్చుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏం నేరం చేశారని కేసీఆర్ వెంటపడుతున్నారని నిలదీశారు. తెలంగాణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడినందుకా.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన



వరప్రదాయిని 'కాళేశ్వరం' కట్టినందుకా.. అని ప్రశ్నించారు. లేదా కోటి ఎకరాలకు సాగు నీరు ఇచ్చినందుకా.. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ తో రైతును రాజును చేసినందుకా అని నిలదీశారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీరు అందించినందుకా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.
ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించినందుకే మీరు ఇలా వెంటపడుతున్నట్లు అర్థమవుతోందని, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేసిన పనులన్నీ ప్రజల మనుసుల ల్లోచెరగని ముద్రలని, అవి అభివృద్ధి చిహ్నాలని పేర్కొన్నారు. విచారణల పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోబోరని ఆయన హెచ్చరించారు. కరోనా వంటి ప్రపంచ విపత్తులోనూ ప్రజల మధ్య ఉండి ధైర్యం ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని, అలాంటి మహానేతను కించపరచాలన్న యత్నాలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. రెవంత్ రెడ్డి సర్కార్ తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ పడదని, కేసీఆర్ తో గోక్కున్నోళ్లెవరు బాగుపడలేరని వ్యాఖ్యానించారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని, ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయలేని దౌర్భాగ్యాన్ని ప్రజల దృష్టి నుండి మళ్లించేందుకు కేసీఆర్ గారికి నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని తెలిపారు.

# వికారాబాద్ లో బస్టాండ్ రైల్వే స్టేషన్ లో తనిఖీ చేసిన పోలీసులు.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఆదేశాల మేరకు బుధవారం బి డి టీం డాగ్ స్వాడ్ అధికారులు వికారాబాద్ పట్టణం లోని బస్ స్టాండ్ రైల్వే స్టేషన్స్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.

# వర్షాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# బజార్ హత్నూర్ లో ప్రమాదవశాత్తు పశువుల పాక దగ్ధం



సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : ప్రమాదవశాత్తు పశువుల పాక దగ్ధమైన సంఘటన బజార్ హత్నూర్ మండలం లో బుధవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం. మండల కేంద్రానికి చెందిన కొంగర్ల రాము, రాజు అనే అన్నదమ్ములకు చెందిన పశువుల పాకలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో గమనించిన స్థానికులు, కుటుంబీకులు మంటలను అర్పే ప్రయత్నం చేశారు. ఎంత సేపటికి మంటలు తగ్గక పోవడం తో అగ్ని మపాక సిబ్బంది కి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి అగ్నిమాపాక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పశువుల పాకలో ఉన్న పశు గ్రాసం, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు.

## అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలి.. కోటగిరి తహసీల్దార్ గంగాధర్



సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : వానకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు కావాల్సిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని కోటగిరి మండల తహసీల్దార్ గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సహకార సంఘం గోదాంలో ఎరువుల నిలువలను పరిశీలించారు. వివిధ రకాల ఎరువుల స్టాక్‌పై సహకార సంఘం సీఈవో కమలేష్ ను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు సంబంధించిన రశీదులు కచ్చితంగా రైతులకు ఇవ్వాలన్నారు. తహసీ గంగాధర వెంట కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు ఉన్నారు.

# భర్తను హత్య చేసి పొరుగువారిని ఇరికించిన మహిళ.. ఆమెతోపాటు ప్రియుడు అరెస్ట్



సత్యమేవ జయతే - లక్నో
లక్నో : మేనల్లుడితో వివాహేతర సంబంధం నేపథ్యంలో అతడితో కలిసి ఉండేందుకు భర్తను భార్య హత్య చేసింది. తన భర్తను పొరుగువారు చంపినట్లు ఆరోపించింది. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. అయితే దర్యాప్తులో అసలు విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో ఆ మహిళతోపాటు ఆమె ప్రియుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. మే 11న ట్రాక్టర్ యజమాని అయిన ధీరేంద్ర తన ఇంట్లో హత్యకు గురయ్యాడు. అతని తలపై పెద్ద వస్తువుతో కొట్టడంతో చనిపోయాడు.

కాగా, భార్య రీనా పెద్దగా ఏడ్చింది. ట్రాక్టర్ మరమ్మతు వివాదం వల్ల పొరుగున ఉన్న కీర్తి యాదవ్, అతడి కుమారులు రవి, రాజు కలిసి తన భర్తను కొట్టి చంపారని ఆమె ఆరోపించింది. గొడవ సృష్టించడంతో ఒక రాజకీయ పార్టీ జోక్యం చేసుకున్నది. స్థానికులతోపాటు రాజకీయ నేతల ఒత్తిడి నేపథ్యంలో కీర్తి యాదవ్ కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. అతడితో పాటు కుమారుడు రవిని అరెస్ట్ చేశారు.

మరోవైపు ఇంటి బయట భర్త హత్య జరిగినట్లు రీనా ఆరోపించింది. అయితే ఇంటి లోపల హత్య జరిగినట్లు ఫోరెన్సిక్ ఆధారాల్లో తేలింది. ఇంటి లోపల రక్తపు మరకలు కనిపించాయి. రక్తంతో కూడిన మంచం కోడు కూడా లభించింది. తొలుత ఆ ఇంటి ముందే డాగ్ స్క్వాడ్ ఆగింది. అలాగే నేరం జరిగిన రోజు రాత్రి మేనల్లుడు సత్యంతో 40 సార్లు రీనా మాట్లాడినట్లు దర్యాప్తులో తెలిసింది. కాగా, మేనల్లుడు సత్యంతో రీనాకు వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. అతడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దీంతో అసలు విషయాన్ని అతడు బయటపెట్టాడు. ఆ రోజు రాత్రి భర్తకు మత్తుమందు ఇచ్చిందని, అతడు నిద్రించిన తర్వాత తనకు ఫోన్ చేసినట్లు చెప్పాడు. మంచం కోడుతో భర్త తలపై బాది హత్య చేసిందని వివరించాడు. తామిద్దరం కలిసి రక్తం మరకలను శుభ్రం చేశామని, స్నానం తర్వాత టెర్రస్ వద్దకు వెళ్లి తన పిల్లలతో కలిసి ఆమె నిద్రించిందని అతడు చెప్పాడు.

మరోవైపు నిందితులైన రీనా, సత్యంను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిద్దరి మధ్య సంబంధం గురించి ధీరేంద్రకు తెలియడంతో అతడ్ని హత్య చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. తొలుత అరెస్టు చేసిన పొరుగువారైన తండ్రి, కొడుకును విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# సెక్రటేరియేట్ మీడియా పాయింట్ వద్ద ట్రాఫిక్ సీఐ ఓవరాక్షన్.. జర్నలిస్టులపై దురుసు ప్రవర్తన



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : ఇక్కడ బండ్లు ఎవడు పెట్టుకోమన్నాడు.. ఇది మీడియా పాయింట్ అయితే ఏందీ.. తీసేయ్ అంటూ జర్నలిస్టులపై ఓ ట్రాఫిక్ సీఐ బెదిరింపులకు దిగాడు. ప్రభుత్వం అధికారికంగా మీడియా కోసం కేటాయించిన స్థలంలోనే వాహనాలు పెట్టుకున్నామంటే కూడా వినకుండా దురుసుగా ప్రవర్తించాడు. సెక్రటేరియేట్ వద్ద విధుల కోసం వచ్చిన జర్నలిస్టులపై నోరుపారేసుకున్నాడు. సచివాలయం మీడియా పాయింట్ సాక్షిగా ఈ ఘటన చోటు చేసుకుంది.
బుధవారం తమ విధుల్లో భాగంగా పలువురు జర్నలిస్టులు సెక్రటేరియేట్ మీడియా పాయింట్ వద్దకు వచ్చారు. అక్కడే ఎదురుగా వాహనాలు పార్కింగ్ చేశారు. అంతలోనే అక్కడికి చేరుకున్న ట్రాఫిక్ సీఐ భాస్కర్ ఈ బండ్లు ఎవడు పెట్టుకోమన్నాడు%ొ%తీసేయమంటూ గద్దించాడు. ఇది తమ కోసం ప్రభుత్వం కేటాయించిన మీడియా పాయింట్ అని, కేటాయించిన స్థలంలోనే వాహనాలు పెట్టుకున్నామని, తమకు ఇదొక్కటే పార్కింగ్ ఉందని పలువురు జర్నలిస్టులు చెబుతున్నా వినకుండా మీడియా పాయింట్ ఐతే ఏందీ.. తీసి పారేయండంటూ వాగ్వాదానికి దిగాడు. అంతటితో ఆగకుండా పలువురు జర్నలిస్టులపై చేయి వేసి నెట్టివేశాడు.
గత కొంత కాలంగా సదరు ట్రాఫిక్ సీఐ జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా మీడియా పాయింట్ వద్ద పార్కింగ్ చేసిన వాహనాలను ఫోటోలు తీస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని పలువురు జర్నలిస్టులు తెలిపారు. నిత్యం ముఖ్యమంత్రి సహా, మంత్రులు, ఉన్నతాధికారుల ప్రెస్‌మీట్‌లు, మీడియా కాన్ఫరెన్స్‌ల కవరేజీ కోసం వచ్చే తమపై సీఐ ప్రవర్తన మీడియా హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడమే లక్ష్యం : డీఈవో రాధాకిషన్



సత్యమేవ జయతే - మెదక్
మెదక్ : విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలన్న తలంపుతోనే ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ తెలిపారు. ఆయన బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు అందించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1600 మంది ఎస్జీటీలకు 1800 మంది స్కూల్ అసిస్టెంట్లకు, ప్రధాన ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఆయా మండల కేంద్రాలలో శిక్షణ నిర్వహిస్తుండగా స్కూల్ అసిస్టెంట్లకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు శిక్షణకు సమయానికి హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

# దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు.. రేవంత్ రెడ్డి ఆలోచనలు.. హరీశ్‌రావు సెటైర్లు

స్సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ %-% మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు. తలసరి ఆదాయం ₹1.25 లక్షల నుంచి ₹3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.
ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.




# అక్రమ వసూళ్ల అధికారిపై చర్యలు లేనట్టేనా..? జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ మునిపల్లి మండల వాసుల విజ్ఞప్తి



సత్యమేవ జయతే - మునిపల్లి
మునిపల్లి : మునిపల్లి మండల అభివృద్ధి అధికారి హరినందన్ రావు మండలంలో పంచాయతీ తనిఖీల పేరుతో కార్యదర్శిల వద్ద అక్రమ పైసా వసూలు చేసినట్లు పలు పత్రికల్లో కథనాలు వచ్చాయి. జిల్లా అధికారుల్లో ఇలా కదలికలు వచ్చి అలా సైలెంట్‌గా ఉండడం వెనుక ఉన్న మర్మమెంటో అర్థం కావడం లేదు అంటూ మునిపల్లి మండల వాసులు ఉన్నతాధికారుల వ్యవహారంపై పలు రకాల ఆరోపణలు చేస్తున్నారు. మునిపల్లి మండల అభివృద్ధి అధికారి హరినందన్ రావు మండలంలో పంచాయతీ తనిఖీల పేరుతో కార్యదర్శిల వద్ద అక్రమ పైసా వసూలు చేసినట్లు పలు పత్రికల్లో కథనాలు వచ్చాయి. జిల్లా అధికారుల్లో ఇలా కదలికలు వచ్చి అలా సైలెంట్‌గా ఉండడం వెనుక ఉన్న మర్మమెంటో అర్థం కావడం లేదు అంటూ మునిపల్లి మండల వాసులు ఉన్నతాధికారుల వ్యవహారంపై పలు రకాల ఆరోపణలు చేస్తున్నారు.
అక్రమ వసూళ్లకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ మునిపల్లి ఎంపీడీఓపై చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారులు ముందుకు రాకపోవడంపై మండల వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మునిపల్లి ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శిల వద్ద అక్రమ డబ్బులు వసూలు చేస్తున్నట్లు పత్రికలో రావడంతో హుటాహుటిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి నాకు డబ్బులు ఇచ్చినట్లు ఎవరు చెప్పింద్రు నాకు తెలవాలి అంటూ పంచాయతీ కార్యదర్శులపై ఉగ్రరూపం చూపించారు.
పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం ఉన్నప్పటికీ జిల్లా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. దాని వెనుక ఉన్న మర్మమెంటో అర్థం కాక ఉన్నత అధికారుల తీరుపై మండల ప్రజలు మండిపడుతున్నారు.
- లెటర్ రాయించుకోవడం ఎందుకు ?
మునిపల్లి మండల అభివృద్ధి అధికారి హరినందన్ రావు మండలంలోని పంచాయతీ కార్యదర్శిల వద్ద అక్రమంగా పైసా వసూలు చేయడమే గాక దానిని కప్పిపుచ్చుకోవడానికి పంచాయతీ కార్యదర్శులతో బలవంతంగా లెటర్ రాయించుకోవడంపై పంచాయతీ కార్యదర్శుల్లో గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు మేము ఎవ్వరికి డబ్బులు ఇవ్వలేమని మండలంలోని కొంతమంది పంచాయితీ కార్యదర్శులు బలవంతంగా పంచాయతీ కార్యదర్శులతో లెటర్ రాయించుకున్నట్లు తెలిపారు.
డబ్బులు తీసుకొని%ొ% డబ్బులు తీసుకోలేదని లెటర్స్ రాయించుకోవడం ఏంటి అని పంచాయతీ కార్యదర్శుల మధ్య స్వల్ప విభేదాలు వచ్చినట్లు సమాచారం. మునిపల్లి ఎంపీడీఓపై అక్రమ వసూళ్ల కథనం వచ్చినప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులను మునిపల్లి ఎంపీడీవో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నరు. ఎంపీడీఓపై కథనం వచ్చిన మరుసటి రోజు నుంచి క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం 7-8 గంటల్లోపు కార్యదర్శులు సంబంధిత గ్రామాల్లో ఉండాలని ఆదేశాలు ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శకులు ఇబ్బందులకు గురవుతున్నట్లు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను నమస్తే తెలంగాణతో పంచుకున్నారు.
- వస్తున్నానని అంతలోనే డ్రాప్..?
మునిపల్లి ఎంపీడీఓ అక్రమ వసూళ్లపై విచారణకు హాజరవుతున్నట్లు సంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో మునిపల్లి మండల పరిషత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అంతలోనే డ్రాప్ అవుతున్నట్లు మండల పరిషత్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. విచారణకు జడ్పి సీఈఓ హాజరు కాకపోవడంపై మండల వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విచారణకు వస్తున్నట్లు చెప్పి వారం రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం ఏంటి..? అని మండల వాసులు జిల్లా అధికారుల తీరుపై అగ్రహారం వ్యక్తం చేశారు. అక్రమాలు చేస్తున్న అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అని అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మునిపల్లి ఎంపీడీవో హరినందన్ రావు అక్రమాలపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కలెక్టర్ కోరుతున్నారు.

# ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్‌కు నోటీసులు : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



సత్యమేవ జయతే - చేర్యాల
చేర్యాల : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వ్యవసాయాన్ని పండుగ చేసిన మహోన్నత నేతగా కేసీఆర్ చరిత్రకు ఎక్కారని, కాంగ్రెస్ సర్కారు కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక విచారణ పేరిట నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కేసీఆర్, హరీశ్‌రావులకు కాంగ్రెస్ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరిట జారీ చేసిన నోటీసుల పై ఎమ్మెల్యే పల్లా ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక అన్ని విధాలుగా విఫలమై ప్రజల దృష్టి మళ్లించేందుకు విచారణ అంటూ నోటీసులు జారీ చేసిందన్నారు.
కాంగ్రెస్ సర్కారు పై తెలంగాణ మరోసారి మర్లపడే రోజులు సమీపిస్తున్నాయని, రైతుల కష్టాలు తెలిసిన మహా నాయకుడు కేసీఆర్ మాత్రమేనని అందుకే ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగు నీరు అందించి వారికి అండగా ఉన్నటు తెలిపారు. తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను వేధింపులకు గురి చేసి, ఇబ్బందులు పెట్టేందుకే విచారణ రావాలని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని తనాన్ని, పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. పదేళ్లలో కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్‌వన్ చేశారని, రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. కాళేశ్వరం నిర్మించి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సస్యశ్యామలం చేశారని, రైతుల సాగునీటి గోస తీర్చేందుకు భగీరథుడిలా తపస్సు చేసి పనులుపూర్తి చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును అన్ని దేశాలు మెచ్చుకున్నాయని, కేసీఆర్ గుర్తులు చెరపాలనుకుంటే మీ తరం కాదనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు గమనించాలన్నారు.
ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నారని, రాష్ట్రానికి దేశ, విదేశాల నుంచి ఏవరు వచ్చిన ఇక్కడి కట్టడాలు, అభివృద్ధికి వాటికి కారణమైన కేసీఆర్‌ను మెచ్చుకుంటున్నట్లు తెలిపారు. కేసీఆర్‌కు ఉన్న ఇమేజ్‌ను ఓర్వలేక సీఎం రేవంత్‌రెడ్డి విచారణ పేరుతో నోటీసులు ఇప్పించారని, ఆయన వాటికి ఎవరు భయపడరన్నారు. ఏది ఏమైనప్పటికి ప్రజలకు అన్ని విధాలుగా మంచి చేసిన కేసీఆర్‌ను ఆయన కుటుంబాన్ని వేధించేందుకు పాల్పడుతున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

# రాష్ట్రంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా నర్సాపూర్

సత్యమేవ జయతే - మెదక్
మెదక్ : పోలీస్ సేవల క్యూ ఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్‌లో ఉత్తమ జిల్లాగా మెదక్ జిల్లా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజలలో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ జనవరి 9, 2025 తేదీన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారని తెలిపారు. జనవరి నుంచి ఇప్పటివరకు ప్రజలు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా అన్ని జిల్లాలకు ర్యాంక్‌ను కేటాయించారని పేర్కొన్నారు. అందులో జిల్లాలో మెదక్ జిల్లా మెదటి స్థానంలో ఎంపికకావడం అభినందనీయం అన్ని తెలిపారు.
ఈ సందర్భంగా డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీపీ జితేందర్ చేతుల మీదుగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సర్టిఫిట్ అందుకున్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో రాష్ట్రంలోనే 10 ఉత్తమ పోలీస్ స్టేషన్‌లో మెదక్ జిల్లాకు చెందిన రెండు పోలీస్ స్టేషన్లు ఉండటం మెదక్ జిల్లా పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలకు నిదర్శనమని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అందులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌కు మొదటి స్థానం, తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు నాలుగో స్థానం దక్కిందని పేర్కొన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్‌లకు చెందిన ఎస్‌హెచ్‌ఓలు నర్సాపూర్ ఎస్సై లింగం, తూప్రాన్ ఎస్సై శివానందం డీజీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారని తెలిపారు. అలాగే ఫోక్సో కేసులలో ఐఓగా ఉండి 60 రోజులలోపే ఎక్కువగా చార్జ్‌షీట్లను వేసినందుకు తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి రాష్ట్రంలోనే రెండో స్థానం పొంది అడిషనల్ డీజీపీ అనిల్‌కుమార్ చేతులమీదుగా సర్టిఫికెట్‌ను అందుకున్నారని చెప్పారు.



సత్యమేవ జయతే



# వైరాలో ఈ 24న మెగా జాబ్ మేళా : ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



సత్యమేవ జయతే – ఖమ్మం

ఖమ్మం : ఖమ్మం జిల్లా వైరాలో ఈ నెల 24న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలంలోని పలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా జాబ్ మేళా పోస్టర్ ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 24న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ జాబ్ మేళాలో 80 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 12 వేల మంది నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా నియోజకవర్గంలో కనీసం 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం జాబ్ మేళా గోడ పత్రికలను స్థానిక అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, ఎంపీఓ తులసీరామ్, ఎస్ఐ రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మంగీలాల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చేయి తడిపితేనే చెక్కులు.. పైసలు ఇస్తేనే

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ క్లియర్




సత్యమేవ జయతే – సిద్దిపేట

సిద్దిపేట : రాష్ట్రంలో మా ప్రభుత్వం ఉంది .. మేం ఏం చెబితే అదే నడుస్తుంది. మేం అడిగినంత డబ్బులు ఇస్తేనే మీకు పనులు అవుతాయి. ప్రతి పనికి డబ్బులు ఇవ్వాల్సిందే. ఇలా ఇస్తేనే పనులు అవుతాయి.'.. ఇలా చెప్పి లబ్ధిదారుల వద్ద సిద్దిపేట జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి పనికి ఏదో ఒక రకంగా డబ్బులు తీసుకునే పనిగా పెట్టుకున్నారు.

ఇటీవల కాలంలో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్‌లతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి అందినకాడికి పైసా వసూలు చేస్తున్నారు. వీరికి రెవెన్యూ కింది స్థాయి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. కళ్యాణ లక్ష్మి పథకానికి ఆదాయ, కుల సర్టిఫికెట్‌ల కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన పనులు కావడం లేదు. ప్రతి దానికి ఒక రేటు ఉంది. ఆ రేటు ప్రకారం డబ్బులు ముట్ట జెప్పితేనే పనులు అవుతున్నాయని పేద ప్రజలు వాపోతున్నారు. కింది స్థాయి సిబ్బంది ద్వారా పైసలు వసూలు చేస్తున్నారన్న విమర్శలు జిల్లాలో బలంగా ఉన్నాయి. నెలల తరబడి కళ్యాణలక్ష్మీ చెక్కులు అందక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని మండలాల్లో చెక్కులు మంజూరైనప్పటికీ వాటిని పంపిణీ చేయకుండా ఆపివేస్తున్నారు. దీనికి పలు కారణాలు ఉన్నాయి. జిల్లా మంత్రి సమయం ఇవ్వక పోవడంతో చాల చోట్ల పెండింగ్‌లో పెట్టారని విమర్శలు సైతం ఉన్నాయి.

సిద్దిపేట జిల్లాలో వందల సంఖ్యలో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. చాలా మండలాల్లో తహసీల్దార్ లాగిన్‌లోనే పెండింగ్‌లోనే పెట్టారు. దాదాపు అన్ని మండలాల్లో లబ్దిదారుల నుంచి చోటా బడా నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కో దరఖాస్తును క్లియర్ చేయడానికి తహసీల్దార్ కార్యాలయంలోనే కాసుకొని కూర్చున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలకు మీ సేవలో దరఖాస్తు చేసుకుంటారు. ఇట్టి దరఖాస్తును స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారుడు అప్పజెబుతాడు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ స్థానిక తహసీల్దార్ లాగిన్‌లోకి వెళ్లుతుంది. అక్కడ తహసీల్దార్ దానిని పరిశీలించి ఆర్డీవోకు పంపుతారు. ఇలా ప్రాసెస్ పూర్తి అయ్యాక లబ్దిదారునికి పథకం మంజూరు అవుతుంది. కానీ ఇక్కడే అసలు మోసం జరుగుతుంది. అయా మండల కేంద్రాల్లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మక్కవుతున్నారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తు లిస్ట్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులకు చేరవేస్తున్నారు. ఆ జాబితా పట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారునికి ఫోన్లు చేసి మీరు కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు కదా.. తమకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే పనులు అవుతాయి. అంటూ బెదిరిస్తున్నారు. చేసేది ఏం లేక లబ్దిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు డబ్బులు ముట్ట జెబుతున్నారు.

# రైతులు యూరియాను దఫ దఫాలుగా వాడుకోవాలి : రుక్మిణీదేవి



సత్యమేవ జయతే – మధిర

మధిర : మడుపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశవిద్యాలయ%శీ% వారి సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి దేవి మాట్లాడుతూ%ౌ%. యూరియాను దఫ దఫాలుగా పంటకు వేసుకోవాలని, ఒకేసారి యూరియా వేసుకోవడం వల్ల పంటలకు అధిక చీడపీడలు ఆశించే అవకాశం ఉందన్నారు. అలాగే వరిలో ప్రతి మూడు సీజన్లకు ఒకసారి జింక్ దుక్కిలో వేసుకోవాలని, వరి కోయల్ని కాల్చకుండా భూమిలో కలియ దున్నుకోవాలన్నారు. అంతేకాకుండా నూనె గింజలు, అపరాలు పెంచడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు.

మిర్చి, పత్తిలో లింగాకర్షణ బుట్టలు, పసుపు, నీలిరంగు అట్టలు పెట్టుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, అంతర పంటలుగా ఏ పంటలు వేసుకోవాలో చెప్పారు. పంట మార్పిడి తప్పనిసరిగా చేయాలని రైతులకు సూచించారు. ఏఓ సాయి దీక్షిత్ మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని, రసీదు తప్పక తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు, రకాలు వేసుకోవాలని అప్పుడే రైతులకి ఆదాయం పెరుగుతుందన్నారు. మండలంలో జిలుగు, జనుము సబ్సిడీ మీద ప్రభుత్వం ఇస్తుందని, వీటిని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి ఏఈఓ అమృత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆస్తులపై తాను విచారణకు సిద్ధమే.. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టీకరణ




సత్యమేవ జయతే – ధర్మారం

ధర్మారం : ధర్మపురి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై ప్రజలకు జవాబు చెప్పాల్సింది పోయి.. దానిని ప్రశ్నించిన తన ఆస్తులపై విచారణ జరపాలని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. దీనిపై కొప్పుల ఈశ్వర్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలో పాటు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ మండల నాయకులు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి ప్రెస్ మీట్ కు సిద్ధం కాగా కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యం పూరితంగా తమ పార్టీ నాయకులు పై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

అకారణంగా తమ పార్టీ నాయకులపై కాంగ్రెస్ దౌర్జన్యంగా దాడి చేసిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లక్ష్మణ్ కుమార్ చేసిన అభివృద్ధిపై వివరించే ధైర్యం లేక తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసి విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నాడని కొప్పుల మండిపడ్డారు. తన ఆస్తులపై లక్ష్మణ్ కుమార్ విచారణ జరిపిస్తానని చేసిన ప్రకటనపై తాను సిద్ధంగా ఉన్నానని, ఆయన ఆస్తులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశాడు. తాను నియోజకవర్గ ప్రజలతో మమేకమై వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశానని, అభివృద్ధి సేవలు గురించి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని, ఏ గ్రామానికి వెళ్లినా తన మార్క్ ఉంటుందని ఈశ్వర్ స్పష్టం చేశారు. కానీ తన పదవీకాలంలో ఎవరిపై కూడా కుట్రపూరితంగా వ్యవహరించలేదని అన్నారు.

కానీ లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి కక్ష సాధింపు చర్యలు చేపట్టడమే ప్రధాన పనిగా పెట్టుకున్నాడని, గతంలో తనకు వ్యతిరేకంగా ఉన్నవారిపై కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నాడని ఈశ్వర్ ఆరోపించారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే వారిపైన దాడులు చేయించడం లేదా పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడమే లక్ష్మణ్ కుమార్ ఘనకార్యమని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఆరు సహకార సంఘాలపై లక్ష్మణ్ కుమార్ స్వయంగా ఫిర్యాదు చేయగా కోర్టు విచారణ జరిపి వాటిల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని మొట్టికాయలు వేసినా ఆయనకు బుద్ధి రాలేదని ఈశ్వర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను అడ్డుకోవడంతోపాటు వెల్గటూరు మండలం చెగ్యం ఇతర మండలాల్లో కొంతమంది ఎస్సీ, బీసీలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని తాను ప్రతిపాదిస్తే వాటిని రద్దు చేయాలని లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ ఫిర్యాదు చేశాడని ఆరోపించారు. ధర్మపురి లో ట్రాక్టర్ యజమానులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తే వారి ట్రాక్టర్లు ఆరు నెలలు నడవకుండా చేసి లక్ష్మణ్ కుమార్ వారి పొట్ట కొట్టాడని ఈశ్వర్ ఆరోపించారు.

లక్ష్మణ్ కుమార్ తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని జార్జి రెడ్డి గూడెంలో ఇసుక క్వారీ నిర్వహించినప్పటికీ తాను ఎన్నడూ దానిపై ప్రస్తావించలేదని ఆయన గుర్తు చేశారు. కానీ లక్ష్మణ్ కుమార్ తన కుటుంబ సభ్యులు గురించి దిగజారి మాట్లాడని ఈశ్వర్ తప్పు పట్టారు. తాను ఎమ్మెల్యే పదవిలో ఉన్నానని ఇష్టానుసారంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడితే సహించేది లేదని తెలిపారు. హైదరాబాదులో మాజీ మంత్రి మల్లారెడ్డి దగ్గర తనకు వెయ్యి గజాల భూమి ఉందని, ఆ భూమిని మల్లారెడ్డి ఆక్రమించాడని లక్ష్మణ్ కుమార్ ఎంతో గోల చేశాడని, అక్కడ ఒక గజం భూమికి రూ.లక్ష విలువ ఉంటుందని, మరి ఆ భూమిని లక్ష్మణ్ కుమార్ ఎలా కొనుగోలు చేశాడో ప్రజలకు సమాధానం చెప్పాలని ఈశ్వర్ సవాల్ చేశారు.

ఎమ్మెల్యే గెలిచిన లక్షణ్ కుమార్ ఏడాది గడవకముందే కరీంనగర్ లో కొత్తగా ఎలా ఇల్లు కడుతున్నాడో జవాబు చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. తన ఆస్తుల గురించి ఎన్నికల అఫిడవిట్ లోని పూర్తి వివరాలతో రాసిచ్చానని, దానిపై ఎలాంటి విచారణ అయిన చేసుకోవచ్చని ఈశ్వర్ స్పష్టం చేశారు. 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని లక్ష్మణ్ కుమార్ హైకోర్టుకు వెళ్లగా ఆ ఎన్నిక సక్రమంగానే జరిగిందని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ లక్ష్మణ్ కుమార్ వ్యతిరేకంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇకనైనా లక్ష్మణ్ కుమార్ అభివృద్ధిపై దృష్టి సారించి తనపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని ఈశ్వర్ హితవు పలికారు.

# పీర్జాదిగూడలో అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా అధికారులు




సత్యమేవ జయతే – మేడ్చల్

మేడ్చల్ : మేడ్చల్ జిల్లాలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. తాజాగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలోని సర్వే నంబర్ 26ఏ, సీపీఆర్ఐ పవర్ సంస్థ, సెజ్ స్కూల్ ప్రాంగణంలో ఆర్ఏఆర్ కాలనీకి సంబంధించిన రోడ్డు కబ్జా చేసి ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టారని కాలనీ వాసులు ఇటీవల హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు బుధవారం హైడ్రా అధికారులు అక్కడకు చేరుకుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సీఐ సైదులు నేతృత్వంలో జేసీబీలతో రోడ్డు ఆక్రమాణలను పూర్తిగా నేలమట్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా రోడ్డు కబ్జా పై పోరాడుతున్నామని, హైడ్రా మూలంగా ఇన్నేళ్లకు తమ కాలనీకి సంబంధించిన రోడ్డు వినియోగంలోకి రాను ఉండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హైడ్రా అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారికే మంజూరు చేయాలి.. బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్



సత్యమేవ జయతే – నిజామాబాద్

నిజామాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పథకం ఇళ్లను పేదవారికి మాత్రమే మంజూరు చేయాలని 13వ డివిజన్ బీఆర్ఎస్ ఇంచార్జ్ మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్ అన్నారు. ఈ మేరకు ఆయన జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ను బుధవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా 13వ డివిజన్లో కొంతమంది రాజకీయ నాయకులు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని, ఇళ్ల మంజూరు జాబితాలో తమకు అనుకూలమైన అభ్యర్థులను సిఫార్సు చేస్తున్నారని ఆర్థికంగా స్థిరంగా వ్యక్తులు కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకం యొక్క ప్రయోజనాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని ద్వారా పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

మంజూరు చేయబడిన జాబితాలో చాలామంది నిరుపేదల పేర్లు లేవని కాబట్టి రాజకీయ నాయకులు సిఫార్సు చేసిన వారి పేరు తొలగించి ప్రయోజనాలు కేవలం పేద ప్రజలకు చెందేలా చూడాలని మంజూరు చేయబడిన జాబితాపై విచారణ చేసి అవసరమైన తగు చర్యలు తీసుకొని పేద ప్రజలు ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు.

## రైతులు పంట మార్పిడి విధానం చేపట్టాలి : వ్యవసాయ శాస్త్రవేత్త ఉమారెడ్డి



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : రైతులు పంట మార్పిడి విధానం చేపట్టి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఉమారెడ్డి తెలిపారు. బుధవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. పంటలపై యూరియాను అధికంగా వినియోగించితే పెను ప్రమాదం వాటిల్లుతుందని చెప్పారు. ప్రతి రైతు సాధ్యమైనంతవరకు యూరియాను పంటలపై తక్కువగా వినియోగించాలని తెలిపారు.

పప్పు, చిరుధాన్యాలు, నూనె గింజలు వేసినట్లయితే నీటి వినియోగం తక్కువగా ఉంటుందని, తద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. తొలకరి వర్షాలకు జీలుగా, జనుము, పెసరు, తదితర వాటిని నాటి 45 రోజుల తర్వాత భూమిని దున్నాలన్నారు అనంతరం వరి వంటి పంటలు వేసినట్లయితే భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని, మండల వ్యవసాయ అధికారిని పద్మ, ఏఈఓలు కమల్ హాసన్, రవితేజ, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి




సత్యమేవ జయతే – వరంగల్ రూరల్

వరంగల్ రూరల్ : తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(హెచ్143) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కాజీపేట మీడియా పాయింట్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించనున్న సంబురాలకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో 2001 మే 31న ఆవిర్భవించిన ఈ ఫోరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తిని రాజేందర్, అలువాల నరేందర్, కట్కూరి రవికుమార్, కొలిపాక కుమారస్వామి, ఆదర్శ్, వెంకట్ స్వామి, శ్యామ్, బుర్ర శ్రీనివాస్, షకీర్, కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రెండు కంటైనర్‌లు ఢీ.. డ్రైవర్లకు తీవ్ర గాయాలు



సత్యమేవ జయతే - కామారెడ్డి
కామారెడ్డి : కామారెడ్డి జిల్లా సమీపంలోని టేక్రియాల్ వద్ద జాతీయ రహదారి 44 పై రెండు కంటైనర్‌లు ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వెళుతున్న రాజస్థాన్ లారీని వెనకాల నుంచి దూసుకొచ్చిన మరో కంటైనర్ ఢీకొట్టింది. ఈ కంటైనర్ మహారాష్ట్రకు చెందినది. ఈ ప్రమాదంలో రెండు కంటైనర్లు ధ్వంసం కాగా డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలోని కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. భారీ వర్షం కురుస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు.

## ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : డీఎస్పీ సతీశ్‌కుమార్



సత్యమేవ జయతే - ఖమ్మం
ఖమ్మం : ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పాల్వంచ డీఎస్పీ సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం పాత పాల్వంచ హై స్కూల్‌లో కొనసాగుతున్న జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా తరగతులకు ఆయన హాజరై సైబర్ క్రైమ్, పోక్సో, మానవ అక్రమ రవాణ చట్టాలపై అవగాహన కల్పించారు. లాటరీ తగిలిందని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని, సీబీఐ ఆఫీసర్స్ అంటూ, వస్తువులు కస్టమ్స్ ఆఫీస్ లో ఉన్నాయంటూ వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మొద్దన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లయితే తక్షణమే 1930కని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టరు పద్మలత, డిగ్రీ లెక్చరర్ డా.శ్రీదేవి, ప్రముఖ కవి సురేశ్‌బాబు, తోటమల్ల డీఆర్‌పీలు ఎడారి ప్రకాశ్, పరమయ్య, కమలాకర్, జయబాబు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



సత్యమేవ జయతే - కొత్తగూడెం
కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షుడు కల్లోజీ శ్రీనివాస్, కాగితపు వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 31న హైదరబాద్‌లోని జలవిహార్‌లో ''జర్నలిస్టు జాతర'' రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, టె%శీ%జు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీజేఎఫ్ యూనియన్ సభ్యులు, వివిధ పత్రికల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన



సత్యమేవ జయతే - నల్లగొండ
నల్లగొండ : నల్లగొండ జిల్లా కనగల్ మండలం తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం కలిశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సత్యమేవ జయతే - మునుగోడు
మునుగోడు : ప్రతి ఒక్కరూ దైవచింతల కలిగి ఉండాలి అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మునుగోడు మండలం పులి పల్లుల గ్రామ ప్రసన్నాంజనేయ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు దైవ చింతనతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రసన్న ఆంజనేయ దేవాలయ నిర్మాణ కర్త ముంగి ధనంజయ చంద్రకళ, చైర్మన్ ఖమ్మం పాటి మారయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగూరి నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు కాగితం వెంకన్న, కొంపల్లి రాములు, సింగం యాదయ్య, వినీల్, పందుల యాదయ్య, చిలువేరు సైదులు, జనగాం శంకరయ్య, జనగాం నరసింహ, కె భూపాల్, పగిడిమర్రి బిక్షపతి, బిక్షపతి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## జున్ను స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



సత్యమేవ జయతే - సూర్యాపేట
సూర్యాపేట : కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య తెలిపారు. జున్ను నాల్గొవ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం రోడ్డు చంద్ర పుల్లారెడ్డి నగర్‌లో ఆయన విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కామ్రేడ్ జున్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎంఎల్), సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు.దేశంలో ప్రధాని మోదీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నించే ప్రతి ఒక్కరిని చిత్రహింసలకు గురిచేస్తూ ఎన్‌కౌంటర్లు చేస్తూ రాజ్య హింసను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మావోయిస్టులను, వారితో పాటు అమాయక గిరిజనులను పిట్టల్లా కాల్చి చంపుతున్నారన్నారు. శాంతి చర్చలు చేద్దామని మేధావులు, అన్ని రాజకీయ వర్గాలు ముందుకు వచ్చినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన ఆటవిక న్యాయాన్ని కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే నేడు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావుతో పాటు 27 మందిని నక్సల్స్ పేరుతో దారుణంగా కాల్చి చంపారన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్లు ఆపి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న, గొడ్డలి నరసన్న, వాసా పల్లయ్య, పీఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, ఉపాధ్యక్షురాలు సంతోషి, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, వీరబాబు, కట్టా రమేశ్, గొడ్డలి లింగన్న పాల్గొన్నారు.

## కమీషన్ల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే విచారణ కమిషన్లు, నోటీసుల డ్రామాలు : కేటీఆర్

**పర్సంటైల్ పాలనగా ప్రజా పాలన**

**- ఎస్ఎల్‌బీసీ కూలితే బాధ్యులపై చర్యలేవి**

**- ఎన్ని డ్రామాలు చేసిన చివరకు న్యాయం, ధర్మమే గెలుస్తుంది**

**- నల్లగొండలో మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





సత్యమేవ జయతే - నల్లగొండ
నల్లగొండ : కాంగ్రెస్ ప్రభుత్వం తమ కమీషన్ల గురించి ప్రజల దృష్టిని మళ్లించడానికే విచారణ కమిషన్లు ఏర్పాటు చేయడం, వాటి ద్వారా నోటీసులు ఇవ్వడం లాంటి డ్రామాలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజా పాలన కాస్తా కమీషన్ల పాలనగా మారిందని, ఇదంతా వారి మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు చెబుతున్నదేనన్నారు. కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం కుప్పకూలితే ఇప్పటికీ శవాలను తీయలేక పోయారని విమర్శించారు. కనీసం దానికి బాధ్యులు ఎవరో కూడా తేల్చలేకపోయారన్నారు. ఇవ్వన్నీ కప్పి పుచ్చుకోవడానికి వారు తమకు ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని డ్రామాలు ఆడినా అవన్నీ దూది పింజల్లా తెలిపోవడం ఖాయమన్నారు.
బుధవారం నల్లగొండలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ వివాహానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నేతలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గత 17 నెలలుగా పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని దద్దమ్మ ప్రభుత్వమిది అన్నారు. ప్రభుత్వ పెద్దలు ప్రతీ పనిలో వసూలు చేస్తున్న కమీషన్ల మీద నేడు రాష్ట్రం మొత్తం గగ్గోలు పెడుతుందన్నారు. చిన్న చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లు సెక్రటేరియట్‌కి వచ్చి 20%, 30% కమీషన్లు తీసుకుంటున్నారంటూ ధర్నాలు చేసింది నిజం కదా అని ఆయన ప్రశ్నించారు.
- ఎస్ఎల్‌బీసీ బాధ్యులపై చర్యలేవి?
చివరకు ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం కమీషన్లు లేనిది, పైసలు లేనిది తమ ప్రభుత్వంలో పనులు కావడం లేదని బహిరంగంగానే చెబుతున్న విషయం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి నేటితో మూడు నెలలు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ నల్లగొండ రైతులు, ప్రజల తరుపున రేవంత్ రెడ్డిని అడుగుతున్నానని, సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో సమర్థవంతమైన సీఎం ఉండి ఉంటే మంగళగ్రామ్‌లో చిక్కుకుపోయిన మనుషులను సైతం అక్కడి నుంచి తెచ్చే వాళ్లు అని ఎద్దేవా చేశారు. కానీ వారి కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోతే అందులో చుక్కుకుపోయిన వారి శవాలను సైతం తీయలేకపోయారని మండిపడ్డారు. కనీసం ఆ పనుల్లో ఏమి జరిగిందో చెప్పే పరిస్థితి లేదన్నారు.
- కాళేశ్వరంను విఫల ప్రాజెక్ట్‌గా ప్రచారం చేసే కుట్రలు
సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటి వరకు అందుకు కారణమైన సంస్థపై విచారణ లేదని, చర్యలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక వాట్టెం పంపుహౌస్ మునిగితే దానిపై చర్యలు లేవన్నారు. పెద్దవాగు ప్రాజెక్ట్ రెండుసార్లు కొట్టుకుపోతే దాని మీద చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను విఫల ప్రాజెక్ట్ గా ప్రచారం చేసే కుట్రలు చేస్తున్నాయని, కానీ ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుసన్నారు. దేశంలోని చట్టాల మీద, న్యాయ వ్యవస్థ మీద తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. కమిటీల పేరిట, కమిషన్ల పేరిట కాలయాపన చేస్తూ ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని మండిపడ్డారు.
- త్రిడీ మంత్రం ఎక్కువ రోజులు నడవదు
420 హామీల అమలును పట్టించుకోవడం లేదని, ఇచ్చిన ప్రతీ హామీ అమలు కోసం ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే సమస్యే లేదని ఆయన హెచ్చరించారు. రూ.4 వేల పెన్షన్ ఎప్పుడిస్తారని లబ్ధిదారులు అడుగుతున్నారని, తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ఆడబిడ్డలు, వాళ్ల తల్లిదండ్రులు అడుగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదన్నారు. వారు ఎన్ని నోటీసులు ఇచ్చినా, డ్రామాలు చేసినా ముమ్మాటికీ న్యాయం, ధర్మం గెలుస్తాయన్నారు. తెలంగాణకు మేలు చేసిన వారిని ఆ దేవుడు కాపాడుతాడన్నారు. 17 నెలల నుంచి ఎన్ని చిల్లర వేషాలు వేసినా ప్రజలు నమ్మడం లేదన్నారు. వారు త్రీడి మంత్రంగా భావిస్తున్న డిసెప్షన్, డిస్ట్రాక్షన్, డిస్ట్రక్షన్ అనే ఆలోచన ఎక్కువ రోజులు నడవదన్నారు. ముమ్మాటికీ తెలంగాణ ప్రజలు తిరగబడి స్కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!

మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు.
%దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది.
మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది.
ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది.
దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది.
దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.

# భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి..

## గణనీయంగా పెరిగిన ఎగుమతులు

భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి..
గణనీయంగా పెరిగిన ఎగుమతులు
భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి.
భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.
2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది.



భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శఆతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి

# ఆపరేషన్ సిందూర్ వర్సెస్ 1971 భారత్-పాక్ వార్.. రెండు మధ్య అసలు నిజం ఇదే!



ం. సోషల్ మీడియాతో పాటు కొన్ని సాంప్రదాయ మీడియా సంస్థల్లో వస్తున్న నిరాధారమైన వార్తలు, వాదనలు అలాగే ఉన్నాయి. భారత సైనిక బలగాలు చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైందని చెప్పేందుకు తగిన ఆధారాలన్నీ చూపించాయి. అయినా సరే.. కొందరు ఈ ఆపరేషన్ గురించి నిరాధారమైన ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారు. పహల్‌గాంలో పర్యాటకుల మతం అడిగి మరీ కాల్చి చంపిన రాక్షసమూకను సంహరించేందుకు చేపట్టిన ఆ ఆపరేషన్‌లో ఉగ్రవాదులను తయారుచేసి భారత్ మీదకు వదులుతున్న పొరుగుదేశం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత జమ్ము-కాశ్మీర్ (%ౡాశీజీఖ%)లో ఉన్న ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలు, శిక్షణా కేంద్రాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. యావత్ ప్రపంచానికి ఈ విషయం తెలుసు. రుజువులు, సాక్ష్యాలు, ఆధారాలు అన్నీ ఉన్నాయి. ఇందులో మరో చర్చకు అవకాశమే లేదు.

తర్వాత పాకిస్తాన్ కవ్వింపు చర్యలు, డ్రోన్లు, మిస్సైళ్లలో దాడులకు పాల్పడినప్పుడు భారత్ ధీటుగా బదులిచ్చింది. పాక్ ప్రయోగించిన ఒక్క మిస్సైల్‌ను కూడా లక్ష్యానికి చేరక ముందే గాల్లోనే ధ్వంసం చేయడం, మిడతల దండులా దూసుకొచ్చిన డ్రోన్లను ధ్వంసం చేయడం యావత్ ప్రపంచం చూసింది. పాకిస్తాన్‌లోని 11 ఎయిర్‌బేస్‌లతో పాటు రక్షణ స్థావరాలు, ఫార్వార్డ్ పోస్టులు అనేకం ధ్వంసమయ్యాయి. అదే సమయంలో పాకిస్తాన్ కూడా భారత్‌ను దెబ్బకొట్టినట్టు అసత్య ప్రచారం మొదలుపెట్టింది. ఆ దేశ నాయకులు కూడా పదే పదే ఇదే మాట చెప్పుకొచ్చారు. కానీ తమ వాదనలకు ఒక్క నమ్మదగిన ఆధారం కూడా చూపలేకపోయారు.ఇలాంటి పరిస్థితిలో కొందరు "మనవాళ్లు" ఇందిరా గాంధీని నరేంద్ర మోదీని పోల్చుతూ ఎవరు గొప్ప అన్న చర్చ లేవనెత్తారు. మోదీ యుద్ధాన్ని గెలవలేక కాల్పుల విరమణకు ఒప్పుకున్నారని, ఇందిరా గాంధీ 1971 యుద్ధంలో సైన్యాన్ని గెలిపించారని కథనాలు ప్రచారంలోకి తీసుకొచ్చారు. రాజకీయ చర్చ, ఊహాగానాలను కాసేపు పక్కన పెట్టి, 1971 యుద్ధంలో మనం ఏమి సాధించామన్నది ఓసారి లోతుగా విశ్లేషిద్దాం..మనం బంగ్లాదేశ్‌ను విడిపించి, రాత్రికి రాత్రి ఇజ్రాయెల్, సోవియట్ యూనియన్‌తో పాటు దానికి గుర్తింపు తీసుకొచ్చాం. తూర్పు బెంగాల్‌లో హిందువులు, ముస్లింలపై జరుగుతున్న ఊచకోతను నిలువరించగలిగాం. అమెరికా-రష్యా కూటముల మధ్య నెలకొన్న కోల్డ్ వార్ సమయంలో భారత్‌ను శత్రు శక్తులు చుట్టుముట్టే అవకాశాన్ని తొలగించాం. అంతేకాదు, భారత్‌కు వచ్చిన శరణార్థులను ఆదరించాం. నిజానికి ఈ చర్య దేశంపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపింది. చాలామంది శరణార్థులు బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లారు. ముఖ్యంగా ఇస్లామిస్టుల టార్గెట్‌లో ఉన్న హిందువులు కూడా వెనక్కి వెళ్లారు. కానీ, బంగ్లాదేశ్‌లో మిగిలిన హిందువులు అప్పటి నుంచి ఉనికి కోసం పోరాడుతూ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.బంగ్లాదేశ్‌ను దౌత్యపరంగా కాపాడుకోలేకపోయాం. ముజీబ్ రహమాన్‌ను విడిచిపెట్టడంతో పాటు 93,000 మంది పాక్ యుద్ధ ఖైదీలను విడుదల చేశాం. ముజీబ్ 1946లో గ్రేటర్ కోల్‌కతా హత్యాకాండలో ముస్లిం లీగ్ నాయకుడిగా పాత్ర పోషించాడు. భారతదేశం ఈ యుద్ధంలో 3,000 మంది సైనికులను కోల్పోయింది. మరో 12,000 మంది సైనికులు గాయపడ్డారు. ఇది మన బాధాకరమైన నష్టం. అదే సమయంలో "మిస్సింగ్ 54" సైనికులను తిరిగి తీసుకురాలేకపోయాం. వారిని పాకిస్తాన్ గూఢచర్యానికి ఉపయోగించింది.అలాగే పండిత్ నెహ్రూ అమలు చేస్తూ వచ్చిన అలీన విధానం (అటు సోవియట్, ఇటు అమెరికాతో సమాన దూరం) కొనసాగించలేకపోయాం. 1971 యుద్ధం గెలిచిన తర్వాత మన దౌత్యం ఎందుకు విఫలమైంది? అన్న ప్రశ్నకు "మిత్రోఖిన్ ఆర్కైవ్స్" నుంచి ఒక విషయం తెలుస్తుంది. 1992లో పశ్చిమ దేశాలకు కేజీబీ అధికారి వాసిలీ మిత్రోఖిన్ రాసిన లేఖలు గమనిస్తే, ఇందిరా గాంధీ సోవియట్‌లకు (కోడ్ నేమ్: వానో) సహకరించారని, కాంగ్రెస్‌లోని దేశభక్త నాయకులను పక్కనపెట్టడానికి కేజీబీ ముఖ్య పాత్ర పోషించిందని తెలుస్తోంది. ఈ విషయం భారత రాజకీయాల్లో ఎప్పుడూ చర్చకు రాలేదు. వాజ్‌పేయి 2004 ఎన్నికల సమయంలో ఒక ఇంటర్వ్యూలో ఇందిరా గాంధీని సిమ్లా ఒప్పందంపై సంతకం చేయవద్దని చెప్పానని అన్నారు. ఆయన రాజనీతిజ్ఞత కారణంగా అంతకంటే ఎక్కువ రహస్యాలను వెల్లడించలేదు. ఐదు దశాబ్దాల తర్వాత, సిమ్లా ఒప్పందం చారిత్రక తప్పిదం లాంటిదని తేలింది. ఇది కాశ్మీర్ అంశాన్ని నెహ్రూ ఐక్యరాజ్య సమితి ముందుకు తీసుకెళ్లడం వంటి తప్పిదమని తేలింది.

పస్తుత పరిస్థితుల్లో, భారత్ ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంది. విజ్ఞత కలిగిన ఏ నేతయినా.. పాకిస్తాన్ లాంటి విఫల రాష్ట్రంతో సైనిక యుద్ధం అనవసరమనే అంటారు. మన ప్రధాన లక్ష్యం పహల్గామ్‌లో 26 మంది ముస్లీమేతర పర్యాటకుల మరణానికి తగిన గుణపాఠం నేర్పడం. అదే జరిగింది. కానీ పాకిస్తాన్ తాను వేరు, ఉగ్రవాదం వేరు కాదని నిరూపించుకుంది. ఉగ్రవాద స్థావరాలపై దాడిని తమపై జరిగిన దాడిగా భావించింది. భారత్‌పై క్షిపణి దాడులకు తెగబడింది. భారత్ ఆత్మరక్షణ చర్యల్లో భాగంగా జరిపిన ఎదురుదాడిలో పాకిస్తాన్‌లోని అనేక ఉగ్రవాద కేంద్రాలను, లెక్కలేనన్ని ఉగ్రవాదులను, పాక్ వైమానిక స్థావరాలను, సైనిక బేస్‌లను ధ్వంసం చేసి, పాకిస్తాన్ ఆకాశ ఆధిపత్యాన్ని తుడిచిపెట్టింది. ఇది పాకిస్తాన్‌కు భారీ ఆర్థిక, వ్యూహాత్మక ఎదురుదెబ్బ. బలూచిస్తాన్ ఇప్పటికే పాక్ ప్రభుత్వ నియంత్రణలో లేదు. ఖైబర్ పఖ్తున్‌ఖ్వా కూడా త్వరలో అదే దారిలో పోతోంది. ఇప్పుడు మిగిలిన యుద్ధం పీఓకే తిరిగి స్వాధీనం చేసుకోవడం మాత్రమే..!

## కాంటాలు పెట్టరు, ధాన్యం తరలించరు.. అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బంది పడుతున్న రైతులు



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్
వరంగల్ రూరల్ : తాడిచర్ల సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయడంతో పాటు వేసిన బస్తాల తరలింపులో సొసైటీ అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడిచర్లలో గత మూడు రోజులుగా 1200 ధాన్యం బస్తాలు తూకం వేసినప్పటికి ధాన్యం కళ్లాల్లోనే మగ్గుతున్నాయి. జిల్లా అధికారులు సెంటర్లలో తనిఖీ చేసి చివరి గింజ వరకు కొంటామని గొప్పలు చెప్పడమే తప్ప చేసింది ఏమీ లేదని రైతులు పేర్కొంటున్నారు. తాడిచర్లలో ఎవరైతే తమకు మద్యం, డబ్బులు ఇస్తారో వారికే ముందు కాంటాలు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఇప్పటికే కొందరు రైతులు వర్షం వస్తే ఇబ్బందులకు గురి అవుతామని భావించి తక్కువ ధరకు దళారులకు అమ్ముకుంటున్నారు. వీటిని పర్యవేక్షణ చేయాల్సిన చైర్మన్, డైరెక్టర్లు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తురు. వర్షాలకు వడ్లు తడిస్తే కటింగ్ పెట్టి లాభం పొందచ్చనే నిర్వాహకులు వేచి చూస్తున్నారని బహిరంగానే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటివరకు 53 వేల క్వింటళ్ల ధ్యానం తరలించగా, ఇంకా 25వేల క్వింటాళ్ల ధ్యానం తరలించాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్
వరంగల్ రూరల్ : నగరంలోని మెడికవర్ దవాఖానలో ఉన్న ఆధునిక వైద్య సౌకర్యాలు, నిపుణుల సహకారంతో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ డి.శిరీష్ భరద్వాజ్ తెలిపారు. నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడంతో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా పలు కేంద్రాలలో మూత్రపిండం తొలగించాలన్న సలహాలు ఇచ్చిన సందర్భంలో మూత్రపిండాన్ని కాపాడుతూ ఒకే సమయంలో 'సుపైన్ పీసీఎన్ఎల్' ఓపెన్ సుప్రాప్యూబిక్ సిస్టోలిథోటమీను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.
రోగి ఆరు నెలలుగా తీవ్రమైన మూత్రవిసర్జన సమస్యలు, దిగువ మూత్రపథం లక్షణాలు సుప్రాప్యూబిక్ నొప్పితో బాధపడ్డాడని తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటూ మెడికవర్ వైద్యబృందం మూత్రపిండాన్ని తొలగించకుండా రక్షించే వ్యూహం చేపట్టిన తెలిపారు. ఈ శస్త్రచికిత్సలు సాధారణమైనవే కావచ్చు కానీ ఒకే సెషన్‌లో ఒకే సర్జన్ చేత, రోగిని తిరిగి ఉంచకుండా సుపైన్ పీసీఎన్ఎల్ పద్ధతిలో నిర్వహించగలగడం ఒక ప్రత్యేకమని పేర్కొన్నారు. మూత్రపిండాన్ని రక్షించగలగడం ఈ శస్త్రచికిత్స విజయానికి అసలైన విజయం అని డాక్టర్ శిరీష్‌భరద్వాజ్ తెలిపారు.

## భూ భారతి సర్వేకు రైతులు సహకరించాలి : అదనపు కలెక్టర్ మోహన్ రావు



సత్యమేవ జయతే - మహాబుబానగర్
మహాబుబానగర్ : ప్రభుత్వం చేపట్టిన సర్వే కార్యక్రమానికి రైతులందరూ సంపూర్ణంగా సహకరించాలని అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. భూ భారతి సర్వే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామం ఎంపిక అయ్యింది. పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన సర్వే కార్యక్రమం సందర్భంగా గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సహకారం ఉంటేనే సర్వే ముందుకు సాగుతుందని అన్నారు. రైతులు వారు ఖాస్తు చేస్తున్న భూమిని సర్వేకు వచ్చిన అధికారులకు పక్కాగా చూపించాలి.
చాలా గ్రామాల్లో కొంతమంది రైతులు వ్యవసాయం చేయని వారి భూమి హద్దులు చెరిపేసి కబ్జాలో తీసుకున్నారు. గతంలో వారి ఆధీనంలో ఉన్న భూమి మాత్రమే పరిగణలోకి తీసుకుంటామన్నారు. కబ్జాలో ఉన్న భూమిని రైతులు చూపించాలని అప్పుడే బౌండరీలు గుర్తించడం సులువు అవుతుందని పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా గ్రామ పటం సిద్ధం చేశామని త్వరలో అన్ని సర్వే నెంబర్ల ప్రకారం కొలతలు నిర్వహించి హద్దులు పాతుతామన్నారు. కార్యక్రమంలో ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ రావు, ఇంచార్జ్ తహసిల్దార్ మాధవి, ఆర్.వి సర్వే ఏజెన్సీ ప్రతినిధి విక్రమ్ రెడ్డి, ఆర్ ఐ యాసిన్, రికార్డ్ అసిస్టెంట్ రుక్మిణి పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

గురువారం 22 మే 2025

# గూఢచర్య కేసులో కీలక పరిణామం..

# దేవేంద్ర సింగ్ ధిల్లాన్ ఎలా చిక్కాడంటే..!

పాకిస్తాన్ గూఢచర్యం కేసులో హర్యానాలోని కైతాల్ నుండి అరెస్ట్ అయిన దేవేంద్ర సింగ్ ధిల్లాన్ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారు దేవేంద్ర సింగ్ ధిల్లాన్ 25 ఏళ్ల యువకుడు. పాటియాలా కళాశాలలో ఎం.ఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పాకిస్తాన్ ఇంటలిజెన్స్ కి చెందిన నలుగురు పురుషులు ఒక మహిళ హనీ ట్రాప్‌తో గూఢచర్యం ఉచ్చులో ఇరుక్కున్నాడు. పాకిస్తాన్ ఐఎస్ఐ మహిళా ఏజెంట్ చాలా మంది యువతను హనీ ట్రాప్‌లో దించుతూ గూఢచర్యానికి ఉసిగొల్పుతున్నట్లు అధికారులు గుర్తించారు.

ప్రస్తుతం హనీ ట్రాప్ కి పాల్పడుతున్న అమ్మాయి గురించి తెలుసుకోవడానికి భారత దర్యాప్తు నిఘా సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. దేవేంద్ర సింగ్ నివాసంలో సోదాలు నిర్వహించిన పోలీసులు 300 జీబి డేటా ఉన్న రెండు డిజిటల్ డివైజెస్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పాటియాలా కంటోన్మెంట్ వద్ద ఉన్న వీడియోను పాక్ ఏజెంట్లకు పంపినట్లు అంగీకరించాడు దేవేంద్ర సింగ్. దేవేంద్ర సింగ్ బ్యాంకు ఖాతాలను సైతం పోలీసులు పరిశీలిస్తున్నారు.

గతేడాది నవంబర్ నెలలో దేవేంద్ర సింగ్ ధిల్లాన్ 3000 మందితో కలిసి కర్తార్‌పూర్ కారిడార్‌కు వెళ్లాడు. అందులో దాదాపు 125 మంది హర్యానాకు చెందినవారు ఉన్నారు. వాఘా సరిహద్దు చేరుకున్నప్పుడు, విక్కీ అనే పాకిస్తానీ పౌరుడిని కలిశాడు. అతను పాకిస్తాన్ %×ూ×% కోసం పనిచేస్తున్నాడని దేవేంద్రకు తెలియదు. విక్కీ దేవేంద్రకు సహాయం చేశాడు. కర్తార్‌పూర్ ఆలయంలో పూజ చేయించాడు. అక్కడి నుంచి లాహోర్ వెళ్ళారు. అక్కడ విక్కీ, దేవేంద్రకు అర్సలాన్ అనే వ్యక్తికి పరిచయం చేశాడు. అక్కడి నుండి ఒక హోటల్‌లో విక్కీ, అర్సలాన్ మరో మహిళా స్నేహితురాలు కలిశారు. ఒకరి నంబర్లు ఒకరు మార్చుకున్నారు. షాపింగ్‌కు వెళ్ళారు. ఆ అమ్మాయి ఇన్‌స్టాగ్రామ్ ఐడి కూడా దేవేంద్ర తీసుకున్నాడు. అయితే, భారతదేశానికి తిరిగి వచ్చాక దేవేంద్రను ఆమె బ్లాక్ చేసింది.

అయితే %ూ=% కోడ్ ఉన్న భారతీయ ఫోన్ నంబర్‌కు 1500 డిపాజిట్ చేయమని దేవేంద్రను అడిగాడు విక్కీ. అది పేదవాడికి సహాయపడుతుందని చెప్పాడు. విక్కీ పంపిన ఇండియన్ %ూ=% నంబర్‌కి 1500 డబ్బును దేవేంద్ర పంపాడు. ఆ తరువాత విక్కీ ద్వారా దేవేంద్ర తన పరిచయస్తులను కర్తార్‌పూర్ సాహిబ్‌లో పూజలు చేయమని కోరాడు. ఆ తరువాత దేవేంద్ర ద్వారా ఇండియన్ సిమ్ కార్డు తీసుకున్నాడు విక్కీ. ఈ నేపథ్యంలోనే భద్రతా సంస్థలు ఆ భారతీయ సిమ్ నంబర్‌ను దర్యాప్తు చేస్తున్నాయి. నంబర్‌ను ఎవరు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనితో పాటు దేవేంద్ర సింగ్ ధిల్లాన్ స్టేట్‌మెంట్స్ కూడా ధృవీకరిస్తున్నారు.

మే 11న, దేవేంద్ర వద్ద ఆయుధాలకు లైసెన్స్ లేకపోయినా, పిస్టల్స్, తుపాకులతో ఉన్న చిత్రాలను ఫేస్‌బుక్‌లో షేర్ చేశాడని గుహ్లా పోలీస్ స్టేషన్‌లో ఒక సెక్యూరిటీ ఏజెంట్ ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు మే 13న దేవేంద్రను అదుపులోకి తీసుకుని రెండు రోజుల రిమాండ్‌పై విచారణ





ప్రారంభించారు. దర్యాప్తులో, అతని మొబైల్ ఫోన్ నుండి పాకిస్తాన్‌కు సున్నితమైన సమాచారాన్ని పంపినట్లు ఆధారాలు లభించాయి. ఆ తర్వాత అతన్ని అరెస్టు చేశారు.

దర్యాప్తులో దేవేంద్రను వలలో వేసుకున్న అమ్మాయి గతంలో కూడా చాలా మంది భారతీయ యువకులను తన అందం ఉచ్చులో బంధించి, వారిని గూఢచర్యం చేయమని బలవంతం చేయడానికి ప్రయత్నించిందని తేలింది. అంతేకాదు, హనీ ట్రాప్ అనేది %×ూ×% కుట్రలో అతి ముఖ్యమైన భాగం. ఐఎస్ఐ గతంలో కూడా భారత సంతతికి చెందిన చాలా మందిని హనీ ట్రాప్ చేయడానికి ప్రయత్నించింది. దేశవ్యాప్తంగా సంచలన సృష్టిస్తున్న ఈ కేసులో నిఘా సంస్థలు దర్యాప్తు ముమ్మరం చేశాయి.

# పాము కాటు.. మనిషి మరణం.. కాదేదీ అవినీతికనర్హం..

# అమ్మబాబోయ్.. వెలుగులోకి భారీ కుంభకోణం..

కుక్కపిల్లా.. సబ్బుబిళ్లా, అగ్గిపుల్లా కాదేదీ కవితకనర్హం అన్నారు శ్రీశ్రీ.. అయితే ఇక్కడ మాత్రం పాము కాటు.. మనిషి మరణం.. కాదేదీ అవినీతికనర్హం అంటున్నారు కొందరు అక్రమార్కులు. అవినీతి తలుపులు బార్లా తెరిచి సర్కార్ ఖజానాకు తూట్లు పొడిచారు. కోట్లు కొల్లగొట్టారు. ఇంతకీ ఈ అవినీతి ఎక్కడ జరిగింది? పాత్రధారులు ఎవరు? సూత్రధారులు ఎవరో ఇప్పుడు చూద్దాం.

పాము కాటు.. మనిషి మరణం.. కాదేదీ అవినీతికనర్హం.. అమ్మబాబోయ్.. వెలుగులోకి భారీ కుంభకోణం..

%మధ్యప్రదేశ్‌లో అందరూ ఆశ్చర్యపోయే భారీ కుంభకోణం వెలుగు చూసింది. ఇద్దరు ముఖ్యమంత్రుల హయాంలో గుట్టు చప్పుడు కాకుండా సాగిన ఈ వ్యవహారం మూడో ముఖ్యమంత్రి హయాంలో బయటపడింది. కమల్‌నాథ్, శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వ హయాంలో ఈ అవినీతి పరులను ఎవరూ కనిపెట్టలేకపోయారు. కానీ ఇప్పటి సీఎం మోహన్ యాదవ్ పాలనలో ఈ దందా బయటపడింది. ఔరా అని అంతా అవాక్కయ్యేలా చేసింది.

ప్రభుత్వ ఉద్యోగం చేసే ఉన్నతాధికారులు తలుచుకోవాలే గానీ సర్కార్ ఖజానాకు గండి కొట్టాలంటే చిటికెలో పని..! అంతా వారి చేతిలోనే ఉంటుంది. నష్టపరిహారం కోరేది వాళ్లే .. ప్రభుత్వం నుంచి లబ్ది పొందేది వాళ్లే.. అయితే ఎవరో కొందరు అమాయకుల పేర్ల మీద ఈ తతంగం అంతా నడిపిస్తుంటారు. మధ్యప్రదేశ్‌లో బయటపడిన కుంభకోణం చూస్తే నోరెళ్లబెట్టాల్సిందే..!

మధ్యప్రదేశ్‌లోని సిప్ని జిల్లాలో 11 కోట్ల 26 లక్షల సర్ప దంశ కుంభకోణం వెలుగు చూసింది. పాము కాటు వల్ల ఎవరైనా మరణిస్తే మధ్యప్రదేశ్ ప్రభుత్వం 4 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తోంది. దీన్నే అదనుగా భావించిన కొందరు అధికారులు అక్రమ వసూళ్లకు తెరతీశారు. ఒకే వ్యక్తి పేరు మీద 30 సార్లు నష్టపరిహారం వసూలు చేశారు. రమేష్ అనే వ్యక్తి పాము కాటుతో మరణించాడని 30 సార్లు వేర్వేరు డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం తీసుకున్నారు. ఏకంగా ఒక కోటి 20 లక్షల రూపాయల లబ్ది పొందారు. రామ్‌కుమార్ అనే మరో వ్యక్తి మృతి చెందాడని 19 సార్లు 38 నకిలీ పత్రాలు సృష్టించి 81 లక్షల కాజేశారు.

ఇలా మొత్తం 47 మంది మృతుల పేర్లపై నకిలీ డెత్ సర్టిఫికెట్స్ సృష్టించి నష్ట పరిహారం పొందారు. ఈ కుంభకోణం వెనుక ఒక %ాణవీ%, నలుగురు తహసిల్దార్లు, మూడవ స్థాయి ఉద్యోగులు కలిపి ఓ 46 మంది వరకు ఉన్నట్టు గుర్తించారు. 2019 నుంచి 2022 వరకు ఈ కుంభకోణం ఎవరికీ అనుమానం రాకుండా కొనసాగింది. 2020-2022 మధ్య మధ్యప్రదేశ్ ప్రభుత్వం సర్పదంశ నరిహారంగా 231 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ రెండు సంవత్సరాల్లోనే 5 వేల మందికి పైగా మరణించారు.

మధ్యప్రదేశ్‌లోని సిప్ని జిల్లాలో ఉన్న అసిస్టెంట్ గ్రేడ్ 3 ఉద్యోగి సచిన్ దహాయక్ ఈ కుంభకోణంలో కీలక పాత్ర పోశించాడని పోలీసులు గుర్తించారు. అతడితో పాటు మరో 46 మంది పేర్లు కూడా




వెలుగులోకి వచ్చాయి. అప్పటి %ాణవీ% అమిత్‌సింగ్‌తో పాటు ఐదుగురు తహసిల్దార్లు కూడా ఈ కుంభకోణంలో ఉన్నారు. కొన్నిసార్లు డెత్ సర్టిఫికెట్, పోలీస్ ధృవీకరణ, పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ లేకుండానే నష్టపరిహారం బిల్లులు ఆమోదించినట్టు ఆర్థికశాఖ ప్రత్యేక బృందం చేపట్టిన విచారణలో వెల్లడైంది. లబ్దిదారుల ఖాతాలకు వెళ్లాల్సిన డబ్బులను ప్రధాన నిందితుడు తన కుటుంబ సభ్యులు, స్నేహితుల ఖాతాలకు మళ్లించినట్టు విచారణలో బయటపడింది. ఈ కేసులో సచిన్ దహాయక్ అనే నిందితుడిని అరెస్ట్ చేశారు పోలీసులు.

పాము కాటు నష్టపరిహారానికి సంబంధించిన కుంభకోణంలో నిందితులను గుర్తించామని విచారణ అధికారి రోహిత్ కౌశల్ తెలిపారు. 11 కోట్ల 26 లక్షల కుంభకోణంలో విచారణ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ కుంభకోణానికి సంబంధించిన నివేదికను సిప్ని కలెక్టర్‌కు సమర్పించామని విచారణ అధికారులు తెలిపారు.

# అది నిజం కాదు.. గోల్డెన్ టెంపుల్ వద్ద ఆయుధాలను మోహరించలేదు: ఆర్మీ క్లారిటీ..

ఆపరేషన్ సింధూర్ తర్వాత.. పాకిస్తాన్ అక్కసుతో రెచ్చిపోయింది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని టార్గెట్‌గా చేసుకుంది. డ్రోన్లు, మిస్సైళ్లను ప్రయోగించింది. అయితే సిక్కులకు పరమ పవిత్రమైన గోల్డెన్ టెంపుల్ మీద గీత కూడా పడకుండా ఇండియన్ ఆర్మీ కాపాడింది. స్వర్ణ దేవాలయానికి రక్షణ కవచంలా నిలిచింది.ఆపరేషన్ సింధూర్ తర్వాత.. పాకిస్తాన్ అక్కసుతో రెచ్చిపోయింది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని టార్గెట్‌గా చేసుకుంది. డ్రోన్లు, మిస్సైళ్లను ప్రయోగించింది. అయితే సిక్కులకు పరమ పవిత్రమైన గోల్డెన్ టెంపుల్ మీద గీత కూడా పడకుండా ఇండియన్ ఆర్మీ కాపాడింది. స్వర్ణ దేవాలయానికి రక్షణ కవచంలా నిలిచింది. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలటరీ టార్గెట్లతో పాటు పౌరుల నివాసాలు, మతపరంగా ప్రాధాన్యత ఉన్న ప్రార్థనా స్థలాలపై దాడులకు పాల్పడడం ద్వారా%ొ%సమాజంలో అశాంతిని రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. ఈ క్రమంలోనే.. గోల్డెన్ టెంపుల్‌ను పాక్ లక్ష్యంగా చేసుకోగా.. దాన్ని ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొట్టింది.. అంతేకాకుండా అదనపు రక్షణ కల్పించింది. అయితే.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ నుంచి వచ్చే ముప్పును ఎదుర్కొనేందుకు అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయం ప్రాంగణంలో గగనతల రక్షణ వ్యవస్థలను ఉంచారని వచ్చిన వార్తలపై భారత సైన్యం



స్పందించింది.. ఈ వార్తలను తోసిపుచ్చింది. అటువంటి రక్షణ వ్యవస్థలను అక్కడేమీ మోహరించలేదని స్పష్టం చేసింది. పాక్ డ్రోన్, క్షిపణి దాడులకు ప్రతిస్పందించేందుకు వీలుగా అక్కడ ఆయుధాలను మోహరించేందుకు నిర్వాహకులు అనుమతిచ్చారంటూ ఓ సైనికాధికారి చెప్పిన నేపథ్యంలో ఇండియన్ ఆర్మీ ఈ వివరణ ఇచ్చింది."స్వర్ణదేవాలయంలో ఎయిర్ డిఫెన్స్ ఆయుధాలు (%ాణ +బఅం%) మోహరించినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. శ్రీ దర్బార్ సాహిబ్ అమృత్సర్ (స్వర్ణ దేవాలయం) ప్రాంగణంలో ఎటువంటి ఏడీ తుపాకులు లేదా ఇతర ఆయుధ వ్యవస్థలను మోహరించలేదు" అని భారత సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది..అంతకుముందు, నివేదికలను తోసిపుచ్చుతూ.. మందిరం అదనపు ప్రధాన పూజారి, సిక్కుల అత్యున్నత మత సంస్థ, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (%ా+ూజ%), భారత సైన్యానికి ఎటువంటి వైమానిక రక్షణ తుపాకులను మోహరించడానికి అనుమతి ఇవ్వలేదని చెప్పారు.భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య ఇటీవల ఉద్రిక్తత పెరిగిన తర్వాత బ్లాక్‌అవుట్ సమయంలో అమృత్‌సర్‌లోని పవిత్ర స్వర్ణ దేవాలయానికి ముప్పు పొంచి ఉందని తాము సమాచారం ఇవ్వగానే అక్కడి పెద్దలు తమకు పూర్తిగా సహకారం అందించారని సైనికాధికారి ఒకరు మీడియాతో పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.. లైట్లను ఆర్పివేయడంతోపాటు, ఆలయంలోకి ఆయుధాలు తీసుకెళ్లడానికి గురుద్వార్ పర్యవేక్షకుడు సైన్యానికి ప్రత్యేక అనుమతిని ఇచ్చారని చెప్పారు.

## ఎడిటోరియల్

# ఉత్తరాది నీటి యుద్ధాలు ఆపండి

పంజాబ్, హర్యానా రాష్ట్రాల మధ్య దశాబ్దాల నాటి నీటి వాటాల వివాదం మళ్లీ భగ్గుమంటోంది. తమ వాటానుంచి ఒక్క నీటి చుక్కయినా పొరుగు రాష్ట్రం హర్యానాకు ఇచ్చేది లేదని పంజాబ్‌లోని ఆప్ నేతృత్వంలోని భగవంత్ మాన్‌సింగ్ ప్రభుత్వం భీష్మించుకుంది. ఈ మేరకు ఇటీవల అసెంబ్లీలో కూడా తీర్మానం చేసింది. నీటి వాటా హక్కులను కాజేయడానికి బిజెపి కేంద్రం వత్తాసుతో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు (బిబిఎంబి) ద్వారా తన హర్యానా ప్రభుత్వంతో ప్రయత్నిస్తోందని పంజాబ్ నీటి వనరుల మంత్రి బరీందర్ కుమాల్ గోయల్ ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా పంజాబ్‌లోని అరవై శాతం పొలాలు భాక్రా కెనాల్ నుంచి సాగు నీటిని పొందుతున్నాయని, అందువల్ల అదనంగా ఏ రాష్ట్రానికీ నీటిని కేటాయించడానికి అవకాశం లేదని తీర్మానం పేర్కొంది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ దీనిపై అఖిల పక్షసమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు దీనికి సంఘీభావం ప్రకటించాయి. అయితే బిజెపి నేతలు గతంలో హర్యానా అదనపు నీటిని పొందగలిగిందని, దీనివల్ల ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించవచ్చని వాదిస్తున్నారు. దీనికి సమాంతరంగా హర్యానా ప్రభుత్వం కూడా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పంజాబ్ నుంచి అదనంగా నీటిని పొందడానికి ఏకగ్రీవంగా తీర్మానించింది. అదనంగా నీటిని విడుదల చేయడానికి పంజాబ్ అంగీకరించిందని హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ చెబుతున్నారు.ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ అభ్యర్థించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు అదనపు నీటిని విడుదల చేస్తామని పంజాబ్ ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించినప్పటికీ నిప్పుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. అయితే పంజాబ్ నీటిని విడుదల చేయబోమని పట్టుబట్టి కూర్చుంటే హర్యానాకు చెందిన ఎనిమిది జిల్లాలు తీవ్ర జలసంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. శిర్సా, హిసార్, ఫతేబాద్, జింద్, కిథల్, కురుక్షేత్ర, చరి□దాద్రి, భివానీ జిల్లాలకు ప్రస్తుతం దాహార్తిని తీర్చడానికి తక్షణం 4931.90 కోట్ల లీటర్ల నీరు అవసరం కాగా, కేవలం 764.80 కోట్ల లీటర్ల నీరే అందుతోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు ( బిబిఎంబి) రిజర్వాయర్ల నుంచి ఎనిమిది రోజులపాటు రోజుకు 4500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశించడంతో తాజాగా రెండు రాష్ట్రాల నీటి పంపకంపై ప్రతిష్టంభన ఏర్పడింది. శనివారం నాడు బిబిఎంబి సమావేశాన్ని పంజాబ్ బహిష్కరించింది. బిబిఎంబి జారీ చేసిన నోటీసుకు అసమ్మతి తెలియజేసింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు ఈ విషయమై ఆలోచించేది లేదని కరాఖండీగా చెప్పింది. వార్షిక బిబిఎంబి నీటి కేటాయింపు సైకిల్ మే 21 నుంచి ప్రారంభం కానున్న తరుణంలో ఈ వివాదం నెలకొనడం గమనార్హం. పంజాబ్ అభ్యంతరాన్ని తోసిరాజంటూ హర్యానాకు కేంద్ర హెూం కార్యదర్శి గోవింద మోహన్ వత్తాసు పలకడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఏప్రిల్ 30న ఉభయ రాష్ట్రాల అధికారులు బిబిఎంబి సమావేశానికి హాజరయ్యారు. 8500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని బిబిఎంబి ఆదేశించింది.1910 నాటికే సంకల్పించిన భాక్రానంగల్ నదీ ప్రాజెక్టు స్వాతంత్య్రం వచ్చాక తొలినాళ్లలో రూపుదిద్దుకుంది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టును నిర్మింప చేశారు. సట్లజ్ నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టులో రెండు భాగాలున్నాయి. భాక్రా డ్యామ్ హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్మాణం కాగా, పది కిలోమీటర్ల దిగువ ప్రవాహంలో పంజాబ్‌లో నంగల్ డ్యామ్ నిర్మించారు. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా రాష్ట్రం విడిపోక ముందు భాక్రా నంగల్ ప్రాజెక్టు పంజాబ్ ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలోనే ఉండేది. అయితే మూడు రాష్ట్రాల ప్రయోజనాలను నెరవేర్చడానికి వీలుగా 1966 లో భాక్రా మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటైంది. మళ్లీ 1976లో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుగా పేరు మార్చుకుంది. అదనంగా మరికొన్ని ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు ఈ బోర్డుకు అప్పగించబడ్డాయి. బియాస్ నదిపై బియాస్ సట్లజ్ లింక్ ప్రాజెక్టు (పాండో డ్యామ్), పాంగ్ డ్యామ్, ఈ రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలు బోర్డుకు దఖలు పడ్డాయి.

# అమ్మాయిల తగ్గుదలతో అనర్థాలెన్నో!



బాలల శ్రేయస్సు, ఆరోగ్యం, విద్యపైనే రేపటి దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజ పురోభివృద్ధి ఆధారపడి ఉంటుంది. సమాజంలో బాలబాలికలపట్ల సమ భావన ఉండాల్సిందిపోయి బాలురపట్ల ప్రాధాన్యత, బాలికలపట్ల చిన్నచూపు కొనసాగుతోంది. కొన్నేళ్ల క్రితం కుటుంబాలలో బాలుర కంటే మిన్నగా బాలికలను చూసుకునేవారు. బాలికల పట్ల ప్రత్యేకమైన ప్రేమ, అభిమానం, ఆప్యాయతను, అనురాగాన్ని తల్లిదండ్రులు కనబరిచేవారు. సమాజంలో మారిన పరిస్థితులతో బాలికల పెంపకం, చదువు, పోషణ, వివాహం మొదలైనవి ఖర్చుతో కూడుకున్నవనే భావన నాటుకుపోవడంతో ఆడపిల్ల జననాన్ని తల్లిదండ్రులు భారంగా పరిగణిస్తున్నారు. అమ్మాయిల పట్ల కొనసాగుతున్న తీవ్రమైన వివక్ష వారి పుట్టుకకే సవాల్ విసురుతున్నది. రోజువారీ జీవితంలో ఆడపిల్లలపై జరుగుతున్న వేధింపులు, హింస, కిడ్నాప్‌లు, అత్యాచారాలు మొదలగునవి వారి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం ఇటీవల విడుదల చేసిన శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టం (ఎస్ఆర్ఎస్) 2021 నివేదికలో బాలల లింగ నిష్పత్తి వివరాలు నివ్వెరపరుస్తున్నాయి.దేశంలో, రాష్ట్రంలో బాలల లింగ నిష్పత్తిలో పెరుగుతున్న వ్యత్యాసం ఆందోళన కలిగిస్తోంది. దేశంలో 2021లో జననాల సంఖ్య 2.42 కోట్లుగా ఉంది. జననాల్లో బాలురు 52.2%, బాలికలు 47.8 శాతంగా నమోదు కావడం జరిగింది. దీని ప్రకారం ప్రతి 1000 మంది బాలురకు 916 మంది బాలికలు మాత్రమే ఉన్నారు. ఎస్ఆర్ఎస్ నివేదిక ప్రకారం తెలంగాణలో 2021లో 3,18,300 మంది మగ పిల్లలు, 2,93,400 మంది ఆడపిల్లలు పుట్టారు. ప్రతి 1000 మంది మగ పిల్లలకు 922 మంది ఆడపిల్లలు మాత్రమే పుట్టినట్లు లెక్కలు చెబుతున్నాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో బాలల లింగ నిష్పత్తి (0 -6 సంవత్సరాలు) 927 ఉండగా, 2011 జనాభా లెక్కల నాటికి 919కి తగ్గింది. 2001 జనాభా లెక్కలలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాలల లింగ నిష్పత్తి 961 ఉండగా, 2011 నాటికి 939కి తగ్గింది. గడిచిన రెండున్నర దశాబ్దాలుగా నాటి 2001 జనాభా లెక్కల నుంచి నేటి ఎస్ఆర్ఎస్ లెక్కలు తేల్చిన వివరాల ప్రకారం దేశంలో, రాష్ట్రంలో బాలల లింగ నిష్పత్తి క్రమేణా క్షీణించటం ఆందోళన కలిగిస్తోంది.పితృస్వామ్య భావజాలం సమాజంలో ఆవరించడంతో బాలికలు అంటే చిన్నచూపు వారి పుట్టుకకు, ఎదుగుదలకు, అభివృద్ధికి ఆటంకంగా తయారవుతున్నది. ఇంటిలో, సమాజంలో ఆడపిల్లలు ఆహారం, విద్య, వైద్యం, పని విభజన, స్వేచ్ఛ మొదలగు అన్ని విషయాల్లోనూ తీవ్ర వివక్షకు గురవుతున్నారు. ఏనాటికైనా కట్న కానుకలు సమర్పించి ఆడపిల్లను పరాయి ఇంటికి పంపించి వేయాల్సిందేనన్న భావన సమాజంలో పాతుకునిపోవడంతో వారు తీవ్ర అసమానతలకు, అవమానాలకు గురవుతున్నారు. సంతానంలో ఒకరు లేదా ఇద్దరు చాలు అనే భావన సమాజంలో నెలకొనడంతో పుత్ర సంతానపై కోరిక పెరగడమే కాక కూతురు వద్దనే భావన బలపడుతోంది. దీనివల్ల భవిష్యత్తు కాలంలో అమ్మాయిల సంఖ్య ఇంకా తగ్గిపోయి కుటుంబ వ్యవస్థకు విఘాతం కలిగి సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు చెలరేగటానికి ఆస్కారం ఉంది. తగ్గిపోతున్న ఆడపిల్లల సంఖ్య సామాజిక, ఆర్థిక, ఆరోగ్య అంశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. అత్యాచారాలు, లైంగిక నేరాలు, అమ్మాయిల అమ్మకం, కిడ్నాపుల వంటి సమస్యలు పెరిగిపోతాయి. బాల్య వివాహాలు ఎక్కువై ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అమ్మాయిలు దొరకక పురుషుల వివాహాలు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే అనేక సామాజిక వర్గాలలో బాలికల సంఖ్య తగ్గిపోయి ఆ వర్గాల్లోని యువకుల వయసు 35, 40 సంవత్సరాలు చేరుకున్నప్పటికీ ళ్లిళ్లు గాక వారి తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు.తల్లి కడుపులో ఉండగానే ఆడ శిశువులు పుట్టే హక్కును, జీవించే హక్కును కోల్పోతున్నారు. గర్భాశయంలో ఆడపిల్లలను కడతేరుస్తున్న సంఘటనలు దేశంలో నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కొందరు వైద్యులు కాసులకు కక్కుర్తిపడి స్కానింగ్ ప్రక్రియ ద్వారా తల్లి కడుపులోని బిడ్డ లింగాన్ని నిర్ధారిస్తూ గర్భాశయంలోనే ప్రాణాన్ని చిదిమేస్తూ అబార్షన్లకు పాల్పడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇబ్బడిముబ్బడిగా ఉన్న స్కానింగ్ సెంటర్లు గ్రామీణ ప్రాంతాల వరకు తమ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొని లింగ నిర్ధారణ పరీక్షలతో కోట్ల రూపాయలు దండుకుంటూ మాతా, శిశు ప్రాణాలతో చెలగాటాలాడుతున్నారు. ఇటీవల సూర్యాపేటలో అనుమతి లేని ఓ స్కానింగ్ సెంటర్ యజమాని నుంచి 25 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి ఓ డిఎస్‌పి, సిఐ ఎసిబికి పట్టుబడటం స్కానింగ్ సెంటర్లలో జరిగే తెరమాటు వ్యవహారాన్ని బట్టబయలు చేసింది.భ్రూణ హత్యలు నివారించడానికి పిసిపిఎన్ డిటి- 1994 చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చినప్పటికీ ఫలితం లేకుండాపోతోంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అలసత్వంతో ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు యథేచ్ఛగా గర్భంలో ఉన్న శిశువు లింగాన్ని నిర్ధారిస్తూ అబార్షన్లకు పాల్పడుతూ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు కూడా దేశంలో ఉన్న లింగ వివక్షను అసమానతలను వేలెత్తి చూపింది. 2023లో 146 దేశాలలో 127వ స్థానంలో ఉన్న భారతదేశం, 2024లో మరింత దిగజారి 129వ స్థానానికి పడిపోయింది. బాలబాలికల సంఖ్య సమతుల్యంగా ఉన్నప్పుడే వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండి సమాజంలో అనేక సమస్యలు నివారించబడతాయి. దేశవ్యాప్తంగా లింగ వివక్షను రూపుమాపేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ప్రచార ఆర్భాటాలకే ప్రభుత్వ కార్యక్రమాలు పరిమితం అవుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం బాలికల సంఖ్యను, విద్యను, రక్షణను మెరుగుపరిచేందుకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన బేటీ బచావో -బేటీ పడావో పథకం ప్రారంభమై దశాబ్దకాలం గడుస్తున్నా అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంఖ్యను పెంచేందుకు గల అవకాశాలపై దృష్టి పెట్టి బాలికల పుట్టుకకు, ఎదుగుదలకు, అభివృద్ధికి, రక్షణకు ఆటంకంగా ఉన్న అవరోధాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్కానింగ్ సెంటర్లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచి భ్రూణ హత్యల నిరోధక చట్టాన్ని అతిక్రమించిన వైద్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిర్భయ, పోక్సో చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.

# కిరానా హిల్స్‌లో అమెరికా

తాజాగా జరిగిన భారత్-పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం, ఈ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధినేతలు అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం, అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చింది? తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమర్జెన్సీ (ఐఎఇఎ) చెబుతోంది. అదే నిజమైతే, అణుధార్మికత లీకేజీ కాకుంటే అమెరికా నుంచి న్యూక్లియర్ ఎమర్జెన్సీ విమానం ఎందుకొచ్చింది?
ఈజిప్టు నుంచి రేడియేషన్‌ను కట్టడి చేయడానికి ఉపయోగించే బోరాన్తో మరో విమానం పాక్ గగనతలంలోకి ఎందుకు రావాల్సి వచ్చింది? అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించడానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. కాగా, అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు.కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం లేదని భారత్ స్పష్టం చేస్తున్నా కాల్పుల విరమణ జరిగిన వెంటనే పాకిస్తాన్ అమెరికాకు కృతజ్ఞతలు తెలిపింది. కనీసం ఏడు సార్లు ఈ విషయమై ట్రంప్ తన వాదనను పునరుద్ఘాటిస్తూ వచ్చారు. ఈ విషయమై చర్చించేందుకు ప్రధాని అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం, పార్లమెంటు సమావేశం జరపాలని ప్రతిపక్షాలు కోరినా ప్రభుత్వం సుముఖంగా లేదు. ఈ మొత్తం వివాదంలో ఒక విషయం స్పష్టం అవుతుంది. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు నచ్చచెప్పే ప్రయత్నం అమెరికా చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా- ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది.విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించలేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం.
ఏదేమైనా ఇటీవల చోటుచేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి రెండు దేశాల సైనికాధికారులు వెల్లడిస్తున్న అంశాలకు మించిన అంశాలు ఇమిడి ఉన్నట్లు భావించాల్సి వస్తుంది. పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు ఈ సందర్భంగా వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. దీనికి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చున్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళుతున్న దృశ్యం కనిపిస్తుంది.సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.
అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్టు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహిరంగంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీని ముంచిన సూర్య, శాంట్నర్.. ప్లే ఆఫ్స్‌లో ముంబై..



ఢిల్లీని ముంచిన సూర్య, శాంట్నర్.. ప్లే ఆఫ్స్‌లో ముంబై.: ఐదు సార్లు ఛాంపియన్ ముంబై





ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. వాంఖడే స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్(%ణవశ్రీష్ట్రఱ ఝుజూఝశ్రీం%)ను చిత్తు చేసి చివరి బెర్తును కైవసం చేసుకుంది.

%ఱూూ% 2025 : ఐదు సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ (%వీబఎఝఱ ×అఎఝఅం%) ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. వాంఖడే స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్(%ణవశ్రీష్ట్రఱ ఝుజూఝశ్రీం%)ను చిత్తు చేసి చివరి బెర్తును కైవసం చేసుకుంది. మొదట సూర్యకుమార్ యాదవ్(73 నాటౌట్) మెరుపు అర్ధశతకంతో భారీ స్కోర్ చేసిన ముంబై.. ఆ తర్వాత ప్రత్యర్థిని వణికించింది. పేసర్లు టాపార్డర్‌ను కూల్చగా.. స్పిన్నర్ మిచెల్ శాంట్నర్(3-11) సంచలన స్పెల్‌తో ఢిల్లీ మిడిలార్డర్ పని పట్టాడు. ముస్తాఫిజుర్‌ను బుమ్రా(3-12) బౌల్డ్ చేయడంతో 59 పరుగుల తేడాతో ముంబై జయకేతనం ఎగురవేసింది. దాంతో. నాకౌట్ పోరుకు దూసుకెళ్లాలనుకున్న ఢిల్లీ ఆశలు ఆవిరయ్యాయి.%వాంఖడేలో ముంబై ఇండియిన్స్ విజయగర్జనతో ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. వరుసగా రెండు ఓటములు.. ఆపై కోల్‌కతాపై విజయం.. అనంతరం ఆర్సీబీ చేతిలో ఓటమి.. ఆనక వరుసగా ఆరేసి విక్టరీలతో ప్లే ఆఫ్స్ బరిలో నిలిచిన ముంబై.. బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్‌ను నాకౌట్ చేసింది.

%విప్రజ్, రజ్వీ పోరాడినా..

ముంబై నిర్దేశించిన 181 పరుగుల ఛేదనలో ఢిల్లీ ఆదిలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ ఫాఫ్ డూప్లెసిస్(6)ను చాహర్ ఔట్ చేసి తొలి బ్రేకిచ్చాడు. రెండు ఫోర్లు బాదిన ఓపెనర్ కేఎల్ రాహుల్(11)ను బౌల్ట్ వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే యువకెరటం అభిషేక్ పొరెల్(6)ను రికెల్టన్ స్టంపౌట్ చేసి ఢిల్లీని పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. 27 పరుగులకే మూడు కీలక వికట్లు పడిన ఢిల్లీని విప్రజ్ నిగమ్(20 నాటౌట్), సమీర్ రిజ్వీ (39)లు ఆదుకునే ప్రయత్నం చేశారు. జాక్స్ ఓవర్లో వరుసగా 6, 6, ఫోర్ బాదిన అతడు.. రిజ్వీతో కలిసి కీలక భాగస్వామ్యం నిర్మించాడు. దాంతో, 6 ఓవర్లకు ఆ జట్టు 3 వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసింది. స్ట్రాటజిక్ బ్రేక్ తర్వాత బంతి అందుకున్న శాంట్నర్.. రిటర్న్ క్యాచ్‌తో విప్రజ్‌ను ఔట్ చేసి ఢిల్లీ కష్టాలను మరింత పెంచాడు.

కాసేపటికే బుమ్రా బౌలింగ్‌లో స్టబ్స్ ఎల్బీగా వెనుదిరిగాడు. అంతే.. ఢిల్లీ ఓటమి అంచున నిలిచింది. కానీ, అశుతోష్ శర్మ(18) రాకతో స్కోర్ బోర్డు పరుగందుకుంది. కరణ్ శర్మ వేసిన 11వ ఓవర్లో అశుతోష్ 4, 6 కొట్టగా.. రిజ్వీ 4 బాదాడు. ఆ తర్వాత బౌల్ట్ ఓవర్లో రిజ్వీ బౌండరీతో ఢిల్లీ స్కోర్ 100కి చేరింది. 38 రన్స్ జోడించి ఆశలు రేపిన ఈ జోడీని.. అయితే.. రిజ్వీని బౌల్డ్ చేసిన శాంట్నర్ ముంబైని విజయానికి చేరువ చేశాడు. అదే ఓవర్లో అశుతోష్ సైతం స్టంపౌట్‌గా వెనుదిరగగా.. ఢిల్లీ ఓటమి ఖాయమైంది. మధ్వల్ తివారీ(3)ని బుమ్రా బౌల్డ్ చేయగా.. కుల్దీప్ యాదవ్(7)ను కరన్ పెవిలియన్ పంపాడు. ముస్తాఫిజుర్‌ను బౌల్డ్ చేసిన బుమ్రా ముంబైకి 59 పరుగుల విజయాన్ని అందించాడు.

సూర్య విధ్వంసం..

ప్లే ఆఫ్స్ బెర్తును నిర్ణయించే కీలక పోరులో ముంబై ఇండియన్స్ హిట్టర్ సూర్యకుమార్ యాదవ్(73 నాటౌట్) సునామీలా విరుచుకుపడ్డాడు. వాంఖడే మైదానాన్ని బౌండరీలతో హోరెత్తించాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ(5), రియాన్ రికెల్టన్ (25) విఫలమైనా.. తిలక్ వర్మ(27)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. అర్ధ శతకంతో మెరిసిన ఈ హిట్టర్.. ఢిల్లీ బౌలర్ల లయను దెబ్బతీస్తూ ఫోర్లు, సిక్సర్లతో అలరించాడు.

%డెత్ ఓవర్లలో తనమార్క్ విధ్వసంక ఆటతో.. జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు సూర్య. కుర్రాడు నమన్ ధీర్(24 నాటౌట్) ముకేశ్ వేసిన 19వ ఓవర్లో 27 రన్స్ రాబట్టి స్కోర్ 150 దాటించాడు. ఇక చమీర బౌలింగ్‌లో సూర్య రెండు ఫోర్లు, సిక్సర్ బాదగా ముంబై 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది








# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..
# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.
అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది. పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.



గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.
నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది. అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.

## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?
## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు. అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొం దించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:** నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..
# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్. క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:** టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:** అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా: డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:** ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.